ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 111 బుధవారం 08 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 111 Wednesday 08 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## తెలంగాణలో కేసీఆర్‌ను మార్చినట్టే కేరళలో కూడా విజయన్‌ను మార్చేస్తారు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేరళ రాష్ట్రంలోని కోవలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేరళ సీఎం పినరయి విజయన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి
- తెలంగాణ అభివృద్ధిపై పరిశీలించుకోవచ్చని సవాల్
- తనతో చర్చకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- రేవంత్‌రెడ్డితో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదని వివరించారు



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 07 :** కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు.తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారు.

- మిగతా 2 లో

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్




- మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్
- కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం పగటి కలలు కంటున్నారన్న హరీశ్ రావు
- రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదన్న హరీశ్ రావు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 07 :** ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు

- మిగతా 2 లో




## బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్

- తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!
- పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతల నిర్బంధం
- ప్రభుత్వ చర్యలను పిరికిపంద చర్యలుగా అభివర్ణించిన కేటీఆర్
- ఉద్యమ కాలం నుంచి ఇలాంటివి ఎన్నో చూశామని వ్యాఖ్య
- అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతామని స్పష్టీకరణ

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది


- కేంద్రమంత్రి అమిత్ షా
- బెంగాల్ అభివృద్ధి, చొరబాటుదారులను తరిమికొట్టడం బీజేపీతోనే సాధ్యమన్న అమిత్ షా
- కాంగ్రెస్ రెడ్ కార్పెట్ వేసి చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని ఆరోపణ
- రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని విమర్శ



**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 07 :** పశ్చిమ బెంగాల్‌లో ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని బరాక్ లోయలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో అభివృద్ధి జరగాలన్నా, అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలన్నా అది బీజేపీకే సాధ్యమని అన్నారు.అసోంలోని బరాక్ ప్రాంతంలో బెంగాలీలు ఎక్కువగా ఉంటారు. దీనితో ఆయన ఇక్కడ చొరబాటుల అంశాన్ని ప్రస్తావించారు.పౌరసత్వ చట్టసవరణ ప్రకారం గూఢచర్యం చేసే వ్యక్తులకు దేశంలో స్థానం లేదని అన్నారు. కానీ ఈ చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్ కార్పెట్ వేసి మరీ అక్రమ చొరబాటుదారులకు ప్రవేశం కల్పిస్తోందని విమర్శించారు.

- మిగతా 2 లో

## టర్కీలో ఇజ్రాయెల్ కాన్సులేట్ వద్ద కాల్పుల కలకలం




- ముగ్గురు సాయుధుల హతం
- ఇస్తాంబుల్‌లో ఇజ్రాయెల్ కాన్సులేట్ భవనం వద్ద కాల్పులు
- పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు దుండగులు హతం

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం




- చిలకలగూడ, సనత్ నగర్, ఆదిభట్ల పోలీసుల సంయుక్త ఆపరేషన్
- డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడి
- నగదు, బైక్, మొబైల్ ఫోన్లు సీజ్ చేసిన పోలీసులు




## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

- మూడు రోజుల పాటు ఏపీ, తెలంగాణకు వర్ష సూచన
- ఏపీలో 9 జిల్లాలకు రెడ్ అలర్ట్
- తెలంగాణలో 5 జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక

## ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడుల ప్రవాహం



- రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- రూ.39,436 కోట్ల విలువైన 31 కొత్త ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 1.11 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు
- రాయలసీమను సౌర విద్యుత్ కేంద్రంగా మార్చాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- పారిశ్రామిక యూనిట్లలో కఠిన భద్రతా ప్రమాణాలు పాటించాలని స్పష్టమైన ఆదేశాలు
- అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 07 :** ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక ప్రగతి పథంలో పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ, రూ.39,436.84 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల

- మిగతా 2 లో

# అనిశ్చితికి తెర నెరవేరిన ప్రజల కల



### చరిత్రలో నిలిచిపోనున్న ఏప్రిల్ 6

- అమరావతి రైతుల గౌరవానికి, వారి దీర్ఘకాల పోరాటానికి లభించిన న్యాయమని సీఎం వెల్లడి
- అమరావతి గెజిట్ నోటిఫికేషన్‌పై హర్షం వ్యక్తంచేసిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్
- ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి రాజముద్ర
- ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టంకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 07 :** ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి రాజముద్ర పడింది. ఆంధ్రప్రదేస్ రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటించింది. అమరావతికి చట్టబద్దత కల్పించింది. ఈమేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తర్వాత కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.రాజధాని కలను సాకారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టంకు ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై అంకితభావంతో, దృఢ సంకల్పంతో ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీకి, బిల్లుకు మద్దతు తెలిపిన పార్లమెంట్ సభ్యులకు, రాష్ట్ర నాయకులకు, కలిసి నిలిచిన ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడికి ధన్యవాదాలు చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా అమరావతి రైతుల గౌరవానికి, వారి దీర్ఘకాల పోరాటానికి లభించిన న్యాయమని వెల్లడించారు.ఇకనుంచి రాష్ట్రానికి రాజధాని అమరావతి: రాజధాని అమరావతి గెజిట్ విడుదలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇక రాజధాని లేని రాష్ట్రం కాదన్నారు. అనిశ్చితికి తెర పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏప్రిల్ 6వ తేది గొప్పరోజుగా నిలిచిపోతుందని పవన్ అన్నారు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ సంతకం తర్వాత కేంద్రం గెజిట్ విడుదల చేయడంతో రాష్ట్ర ప్రజల కోరిక తీరిందన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులు, అమరావతికి అండగా నిలబడిన ప్రజలకు పవన్ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర విభజన జరిగిన 12 ఏళ్ల తర్వాత, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిని ప్రజా రాజధానిగా అభివృద్ధి చేయడంలో అందరం కలిసి ముందుకు సాగుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేసేలా, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దామన్నారు.రైతుల సహనం, త్యాగం, నిబద్ధతే ఈ విజయానికి పునాది: అమరావతికి చట్టబద్దత ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరుడికి

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రమాదపుటంచుల్లో దేశాలు



ఇజ్రాయెల్‌తో కలిసి ఏకపక్షంగా ఇరాన్‌పై యుద్ధం ప్రారంభించింది మొదలు అది ఇవాళో, రేపో పూర్తికాబోతున్నదని చెప్పడం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు అలవాటైపోయింది. తాజాగా ప్రకటించిన సోమవారం డెడ్‌లైన్ కూడా ఆ ప్రస్తావనే లేకుండా ముగిసిపోయింది. కావలసినట్టుగా కథనాలను వండివార్చిపెట్టే ఒక వార్తాసంస్థ ద్వారా మాత్రం అమెరికా, ఇరాన్‌లు పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో 'ఇస్లామాబాద్ ఒడంబడిక' కుదుర్చుకున్నాయనీ, రెండంచెల ఈ పథకంలో తక్షణ కాల్పుల విరమణ, అనంతరం కుదరబోయే సమగ్ర ఒప్పందం భాగమనీ సోమవారం లీక్ వదిలారు. కాల్పుల విరమణ 45 రోజులపాటు అమల్లో ఉంటుందని కూడా ఆ కథనం చెబుతోంది. కానీ 38వ రోజుకూడా యథావిధిగా దాడులు జరిగి, ఇరాన్‌కు చెందిన ఒక సహజవాయు క్షేత్రం ధ్వంసమైంది. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలపై ఇరాన్ దాడులు చేసింది. ఇక ఇరాన్‌లోని సమస్త మౌలిక సదుపాయాలనూ మంగళవారం ధ్వంసం చేయబోతున్నానని ట్రంప్ ప్రకటించినా అటునుంచి రాజీ స్వరం వినబడలేదు. పైపెచ్చు ఆయన వ్యాఖ్యలు తూగుతప్పిన మాటలని ఇరాన్ ప్రతిస్పందించింది. 'మీ ప్రతిపాదనను పరిశీలించటానికి తగిన సమయం తీసుకుంటాం. ఈలోగా ఏ ఒత్తిడికీ లొంగేది లేదు. హార్మూజ్‌ను తెరిచేదిలేద' ని కటువుగా సమాధానమిచ్చింది.నిఘా సంస్థలూ, రక్షణ దళాల ముఖ్యులూ హెచ్చరిస్తున్నా యుద్ధానికి కాలుదువ్విన ట్రంప్ దాన్నుంచి బయటపడే మార్గం కోసం తెగ తాపత్రయపడుతున్నారు. ఏ విధంగా చూసినా బలాబలాల విషయంలో తమతో సరిపోలని ఇరాన్ వంటి ఒక చిన్న దేశాన్ని పోరాడక తప్పని స్థితిలోకి నెట్టడం ద్వారా ప్రచార యుద్ధంలో దానిదే పైచేయి అయ్యేలా చూసిన ఘనత ట్రంప్‌కే దక్కుతుంది. సమవుజ్జీలు కాని ఇద్దరి మధ్య పోరు జరుగు తున్నప్పుడు సహజంగా బలహీనుడికే సహానుభూతి దక్కుతుందన్న ఇంగిత జ్ఞానం ఆయన మరిచారు. విద్యుదుత్పాదన ప్లాంట్లు, రోడ్లు, వంతెనలు, నిర్లవణీకరణ ప్లాంట్లు మంగళవారం ధ్వంసం చేస్తామనటం అంటే యుద్ధనేరాలకు పాల్పడతానని చెప్పడమే! అమెరికా అధ్యక్షుడొకరు ఇలా బాహాటంగా ప్రకటించటం మునుపెన్నడూ లేదు. యుద్ధంవల్ల పౌరజీవితాలకు నష్టం వాటిల్లకూడదని, వారి ప్రాణాలకు ముప్పు రాకూడదని జెనీవా ఒప్పందాలూ, హేగ్ ఒడంబడికలూ, న్యూరెంబర్గ్ నియమాలూ, ఐక్యరాజ్యసమితి అధికారిక పత్రమూ ఘోషిస్తున్నాయి. ట్రంప్ వర్తమాన స్థితి నియంత్రణ లేని ట్రెడ్‌మిల్ ఎక్కిన మనిషిని పోలి ఉంది. అది నిరంతరాయంగా తిరుగుతూనే ఉంటుంది, దిగటానికి ప్రయత్నిస్తే బొక్కబోర్లాపడే ప్రమాదం ఉంటుంది. యూదు జాతీయుడైన ట్రంప్ అల్లుడు జేరెడ్ కుష్నేర్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కుమ్మక్కై ఇరాన్ రెండ్రోజులకే పాదాక్రాంతమవుతుందని ట్రంప్‌ను నమ్మించిన పర్యవసానమే ఈ యుద్ధమని 'మాగా' శిబిరంలో అందరికీ తెలుసు. అమె రికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మొదలుకొని 'మాగా' సిద్ధాంతవేత్త స్టీవ్ బేనన్ వరకూ అందరిలోనూ వైట్‌హౌస్‌ను 'ఇజ్రాయెల్ లాబీ' శాసిస్తోందన్న ఆగ్రహావేశాలున్నాయి. ట్రంప్ బలమైన మద్దతుదారు చార్లీ కిర్క్ హత్య ఇలాంటి గొడవల పర్యవసానమేనని వదంతులున్నాయి. దానిపై దర్యాప్తు సాగుతున్న తరుణంలోనే మరో 'మాగా' మద్దతు దారు, జాతీయ ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం డైరెక్టర్ జో కెంట్ నిష్క్రమించాల్సి వచ్చింది.దిక్కుతోచని స్థితిలో పడినందువల్లే యుద్ధంలో పాలుపంచుకోవాలంటూ యూరప్ దేశాలపై ట్రంప్ ఒత్తిళ్లు తెచ్చారు. అవి ఫలించకపోవటంతో శాపనార్థాలు పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఒక్క 70వ దశకంలో తప్ప ప్రపంచానికెప్పుడూ ఈ స్థాయిలో 'ఆయిల్ షాక్' తగల్లేదు. అసలే ఆర్థిక వ్యవస్థలు కష్టాల్లో ఉన్నాయి. అప్పుడప్పుడు మాత్రమే లోటు బడ్జెట్లుండే కాలం గతించి, అవి రివాజుగా మారిన ఈ వర్తమానంలో 'పులి మీద పుట్ర'లా ట్రంప్ తీసుకొచ్చిన ఈ యుద్ధంతో... ఇజ్రాయెల్, అమెరికాలను గుడ్డిగా సమర్థించే దేశాలు సైతం కష్టాల్లో కూరుకుపోయాయి. సగటు లోటు జీడీపీలో 2 శాతం మించని దేశాల్లో ఇప్పుడది 20 శాతానికి ఎగబాకే ముప్పు ముంచుకొస్తోంది. ఈ దశలో కూడా ట్రంప్ కళ్లు తెరవకపోతే ప్రపంచం మరింత సంక్షోభంలో పడుతుంది.

# అనిశ్చితికి తెర - నెరవేరిన ప్రజల కల



**మొదటిపేజీ తరువాయి** – చారిత్రాత్మక రోజని మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ చట్టం, 2026కు ఆమోదం తెలపడంతో, మన రాజధాని కల అధికారికంగా సాకారమైందని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అండగా నిలిచిన ప్రధాని మోదీకి కోట్లాది తెలుగు ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీల ఎంపీలకు ధన్యవాదాలు చెప్పారు. అమరావతి రైతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన లోకేశ్ వారి సహనం, త్యాగం, నిబద్ధతే ఈ విజయానికి పునాదని అభివర్ణించారు. అందరం కలిసి సాధించిన గొప్ప విజయమిదని కొనియాడారు.అమరావతి మన ఆత్మగౌరవానికి, మన భవిష్యత్తుకు ప్రతీక: అమరావతికి రాజముద్ర పడటంపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయడం, కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం అత్యంత సంతోషకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఇది చరిత్రాత్మక సందర్భం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఏకైక రాజధానిగా అమరావతికి అధికారిక వేయడం రైతుల త్యాగానికి, ప్రజల ఆశలకు, భవిష్యత్తు తరాల కలలకు లభించిన న్యాయంగా అభివర్ణించారు.అమరావతి ఇప్పుడు కేవలం ఒక నగరం కాదు, మన ఆత్మగౌరవం, భవిష్యత్తుకు ప్రతీక అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడంలో సహకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బాలకృష్ణ ధన్యవాదాలు చెప్పారు. బిల్లుకు మద్దతిచ్చిన పార్టీలు, పార్లమెంట్ సభ్యులు, వెన్నంటి నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అజేయంగా, అజరామరంగా వెలుగొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. అందరం కలసి అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుదామని బాలయ్య పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడుల ప్రవాహం

**మొదటిపేజీ తరువాయి** -

ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 16వ ఎస్ఐపీబీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, కె. అచ్చెన్నాయుడు, పి. నారాయణ, కందుల దుర్గేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రూ.39,436 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో ఈ కొత్త పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా, అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు ప్రతిష్ఠాత్మక సంస్థల ఏర్పాటుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలోనూ పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, వాటి ద్వారా లభించే ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో పొందుపరచడం ద్వారా ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**సౌర విద్యుత్ హబ్‌గా రాయలసీమ**

పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా, రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని 'సోలార్ హబ్'గా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు వివరించగా, ఈ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను రాష్ట్ర, జాతీయ గ్రిడ్‌లకు అనుసంధానించాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా శక్తిమంతమైన ట్రాన్స్‌మిషన్ లైన్లను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి**

ఎలక్ట్రానిక్స్ రంగంలో, ముఖ్యంగా కన్స్యూమర్ ఉత్పత్తుల తయారీలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపురం వంటి ప్రాంతాలలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలని ఆదేశించారు. దీనితో పాటు, రాష్ట్రంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఏపీని జీసీసీలకు కేంద్రంగా మార్చాలని సూచించారు. ఇది రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.

**వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగం**

వ్యవసాయాధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా రంగాల్లో వెలువడుతున్న వ్యర్థాలను సంపదగా మార్చే ప్రాజెక్టులను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్య రహితంగా ఇథనాల్ వంటి ఉప ఉత్పత్తులను తయారు చేసే యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ అంశంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇది రైతులకు అదనపు ఆదాయం కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

**పారిశ్రామిక భద్రతకు పెద్దపీట**

రాష్ట్రంలో ఏర్పాటు కానున్న పరిశ్రమల్లో ఆధునిక, అత్యున్నత భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చి చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎదుర్కొనేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల కోసం విపత్తు నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (ఎస్ఓపీ) సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇటీవల బాణాసంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ, భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడరాదని స్పష్టం చేశారు.

**ప్రాజెక్టుల వేగవంతం.. పెట్టుబడుల సమీక్ష**

ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నిర్దేశిత గడువులోగా కార్యరూపం దాల్చాలని సీఎం చంద్రబాబు గట్టిగా ఆదేశించారు. ప్రాజెక్టుల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేసే బాధ్యతను సంబంధిత శాఖలు తీసుకోవాలన్నారు. భారీ ప్రాజెక్టుల పురోగతిని ప్రతి ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిస్తామని స్పష్టం చేశారు. గత 22 నెలల్లో ఎస్ఐపీబీ ద్వారా రూ.9.36 లక్షల కోట్ల విలువైన 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, వీటి ద్వారా 9.60 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అధికారులు తెలిపారు. విశాఖ భాగస్వామ్య సదస్సు ఒప్పందాలను కూడా కలుపుకుంటే రాష్ట్రానికి మొత్తం రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు.

# తెలంగాణలో కేసీఆర్‌ను మార్చినట్టే కేరళలో కూడా విజయన్‌ను మార్చేస్తారు

**మొదటిపేజీ తరువాయి** – **మోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది :** తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్‌ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నానన్నారు.


**చర్చకు సిద్ధం :** పినరయి విజయన్ కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్‌షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ దిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్ మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు."కేరళంలో పోటీ తెలంగాణ, కేరళం మధ్య కాదు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య జరుగుతోంది. నేను అడిగిన ప్రశ్నలకు ఆయన (పినరయి విజయన్) సమాధానం చెప్పాలి. ఆయన 120 నెలల పాటు కేరళంను పాలించారు. ఆయన తన పాలనపై కేరళం ప్రజలకు సమాధానం చెప్పాలి. నేను వాస్తవాలను ప్రజల ముందు ఉంచాను. ఆ సమాచారంపై ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అందుకే వాస్తవాలతో కూడిన లేఖ కూడా రాశాను. వాటిపై ఆయనతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ 2023-24 ముందు వరకూ తెలంగాణలో అధికారంలో ఉండేవారు. అప్పుడు తెలంగాణ పరిస్థితిని విజయన్ ప్రస్తావించారు.నేను అప్పుడు అధికారంలో లేను. ఆ పాలనను చూసే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఇంటికి పంపారు. ఇప్పుడు పినరయి విజయన్ వంతు వచ్చింది.సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన కేరళ ముఖ్యమంత్రి : తనతో చర్చకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం సీఎం పినరయి విజయన్ స్పందించారు. రేవంత్‌రెడ్డితో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదని వివరించారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీలు ఉన్నాయని, రేవంత్ ప్రభుత్వ పనితీరుపై తెలంగాణ ప్రజలే తీర్పు ఇవ్వాలని విజయన్ తెలిపారు. కేరళంలో ఎన్నికల ప్రచార సభలో అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.

# బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్



**మొదటిపేజీ తరువాయి** – పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# టర్కీలో ఇజ్రాయెల్ కాన్సులేట్ వద్ద కాల్పుల కలకలం



**మొదటిపేజీ తరువాయి** – టర్కీలోని ఇస్తాంబుల్‌లో మంగళవారం తీవ్ర కలకలం రేగింది. మూసివున్న ఇజ్రాయెల్ కాన్సులేట్ భవనం వెలుపల పోలీసులకు, దుండగులకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు దాడి చేసిన వ్యక్తులు హతమయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. బెసిక్తాస్ జిల్లాలోని కాన్సులేట్ భవనం వద్ద ఈ కాల్పులు చోటుచేసుకున్నట్లు స్థానిక మీడియా తెలిపింది.టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి ముస్తఫా సిఫ్చీ ఈ ఘటనపై స్పందిస్తూ.. పోలీసులతో సాయుధ పోరాటానికి దిగిన ముగ్గురు వ్యక్తులను మట్టుబెట్టినట్లు ధృవీకరించారు. హతమైన ఉగ్రవాదుల వివరాలను గుర్తించినట్లు వెల్లడించారు. వారు ఇజ్మిత్ నుంచి అద్దె వాహనంలో ఇస్తాంబుల్ వచ్చినట్లు తెలిపారు. వీరిలో ఒకరికి మతపరమైన తీవ్రవాద సంస్థతో సంబంధాలున్నాయని, సోదరులైన ఇద్దరిలో ఒకరికి డ్రగ్స్ కేసులో రికార్డు ఉందని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు.ఈ ఘటనపై ఇస్తాంబుల్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం వెంటనే దర్యాప్తు ప్రారంభించిందని టర్కీ న్యాయశాఖ మంత్రి అకిన్ గుర్లెక్ తెలిపారు. ఒక డిప్యూటీ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఇద్దరు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కూడిన బృందం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిందని వివరించారు.ఇస్తాంబుల్ గవర్నర్ దావూత్ గుల్ మాట్లాడుతూ.. సుమారు రెండున్నరేళ్లుగా ఈ కాన్సులేట్ భవనాన్ని దౌత్యపరమైన కార్యకలాపాలకు ఉపయోగించడం లేదని స్పష్టం చేశారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ దౌత్య సిబ్బంది ఎవరూ లేరని ప్రాథమిక అంచనాల్లో తేలింది.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన

**మొదటిపేజీ తరువాయి** – తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవబోతున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఓవైపు మండుతున్న ఎండలు, మరోవైపు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో విచిత్రమైన పరిస్థితి నెలకొననుంది.

**ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి:**

దక్షిణ కోస్తాంధ్ర, బంగాళాఖాతంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, రాయలసీమ మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం నెలకొంది.రెడ్ అలర్ట్ జిల్లాల జాబితా: శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉంది. భారీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.వడగాల్పులు: నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మనుబోలు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది.

**తెలంగాణలో పరిస్థితి:**

భారీ వర్షాలు కురిసే జిల్లాలు: భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం.

మోస్తరు వర్షాలు: సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఉండకూడదని అధికారులు హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను గమనించి అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. కోతకు వచ్చిన పంటలు, ఆరబోసిన ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం

**మొదటిపేజీ తరువాయి** – సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు.ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదని, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించరాదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తమను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో రామరాజ్యం లాంటి కేసీఆర్ రాజ్యం వస్తుందని అన్నారు.

## బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మార్పు మొదలవుతుంది

**మొదటిపేజీ తరువాయి** – అక్రమ చొరబాటుదారులకు ఆశ్రయమిచ్చేందుకు భారత్ ఏమీ ధర్మసత్రం కాదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో బీజేపీకి అధికారం ఇస్తే మార్పు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.బెంగాల్‌లో ఇప్పటికే తిష్టవేసిన చొరబాటుదారులను వారి దేశానికి తరిమికొడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు అసలు ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశం ఉండదని విమర్శించారు. రాహుల్ గాంధీ నిరసనకారులను కూడా ప్రశంసిస్తారని ఎద్దేవా చేశారు. అస్సామీ, బెంగాలీలను సంప్రదాయ భాషలుగా ప్రకటించేందుకు మోదీ ఆలోచన చేస్తున్నారని తెలిపారు.

## హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం

**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న మాదాసు టైటాస్.




**తిరువూరు, ఏప్రిల్ 07(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం:** తిరువూరు బోసు బొమ్మ సెంటర్ ఎం.వి.ఎస్. డాక్టర్ రమేష్ బాబు హాస్పిటల్ నందు పట్టణ పరిధి లోని 9వ వార్డు కి చెందిన చీపు మల్లేశ్వరి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతుంది ఆమెకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మద్దిబోయిన నరేష్ (తిరువూరు సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) ని ఫోన్లో సంప్రదించారు.వెంటనే స్పందించిన నరేష్ గ్రూపు సభ్యులైన మాదాసు టైటస్ కి తెలపగా వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ వచ్చి బ్లడ్ డొనేట్ చెసారు.ఈ కార్య క్రమంలో హాస్పటల్ డాక్టర్ రమేష్ బాబు , హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, సెక్రటరీ బి.వి.ఆర్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు వెంపాటి అబ్రహం మణిరత్నం, గ్రూపు సభ్యులు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, చాట్ల ఏసుబాబు, బాలమర్తి సురేష్ బాబు, సింగపోగు రాంబాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ అర్జున్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన టైటాస్ కి మల్లేశ్వరి కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ డాక్టర్ రమేష్ బాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## చిట్టాపూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం




**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 07(వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట్ భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లమ్మ అమ్మవారి కటాక్షంతో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యంగా, సస్యశ్యామలంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగారం నారగౌడ్, ఇరుకోటి పర్శరాములు గౌడ్, తీగల స్వామిగౌడ్, నస్కంటి శ్రీనివాస్ గౌడ్, ఇరుకోటి సంతోష్ గౌడ్, ఎలాగారి బాలరాజ్ గౌడ్, యూత్ అధ్యక్షులు ఇరుకోటి రామచంద్ర గౌడ్, పరుశురామ్, కొత్త దేవిరెడ్డి, మహేందర్ గౌడ్, దుబ్బ రాజా గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చంద్ర రావు, మల్కాజి గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజర య్యారు. స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో స్థానికులు ఈ మెడికల్ క్యాంపును వినియోగించుకున్నారు.

## సచివాలయంలో రవాణా శాఖ పై మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం ప్రారంభం.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** సమావేశంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్‌గా కె. ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రమేష్, డీటీసీ లు , డీటీవో లు , ఆర్టీవో లు , ఎంవీఐ లు , ఏఎంవీఐ లు.. ప్రజా పాలన ప్రభుత్వంలో రవాణా శాఖ లో అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు సంబంధించిన బుక్ లెట్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. రహవీర్ పథకం అమలులోకి వచ్చిన తర్వాత తొలి రహవీర్ అవార్డు గ్రహీత నల్గొండ జిల్లాకి చెందిన గణపతి వెంకన్న కి 25 వేల రూపాయల చెక్కు అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ 2024-25,2025-26 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయం,టార్గెట్ రీచ్ అయిన జిల్లాలు తదితర అంశాలపై చర్చ.. రవాణా శాఖ లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎన్ఫోర్స్మెంట్ పెంచుతూ ఆదాయ మార్గాలు పెంచుకునేలా సూచన..

## పోల్కంపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 7(వార్త సంధ్య):** వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో సర్పంచ్ అంకు నారమ్మ అధ్యక్షతన విద్య వైద్య వికాస ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్యాంపు లో డాక్టర్. రమ్య సౌజన్య గైనోకాలజీ శరత్ వీరమళ్ళ షుగర్ వ్యాధి నిపుణులు రంజిత్ వీరమళ్ళ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్, డాక్టర్. వెంకట్ స్వామి ఆప్తాల్మాలజీ, డాక్టర్ బ్రమేష్ ఆర్థోపెడిక్ యశోద హాస్పిటల్ ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మనోహర్ రావు.ఘా మల్లయ్య,తలారి దుర్గాప్రసాద్, అంకు సురేందర్. జూపల్లి చిన్న జంగయ్య.భోజరాజు శ్రీనివాసులు.సయ్యద్ నిజాముద్దీన్.సూర్య శంకర ఆనంద్. ఇంజమూరి గణేష్. నరేందర్ గౌడ్. కాశీనాథం.కొల్లే జయంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాల్వంచలో అవగాహన సమావేశం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07 (వార్త సంధ్య) :** మంగళవారం నాడు పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిథి గా జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని అదేవిధంగా అవార్డు గ్రహీతలు తమ విధులను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం వెళ్లుతున్న వైద్యాధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ క్రీడాకారులకు క్రీడలలో రాణిస్తే తప్పకుండా ఉద్యోగాలు వస్తాయి గచ్చిబౌలి స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** తెలంగాణ క్రీడాకారులకు క్రీడలలో రాణిస్తే ఉద్యోగాలు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు భారత ఫుట్ బాల్ చరిత్రలో హైదరాబాద్ నగరానికి విశేషమైన పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి.. 1950 నుంచి 60 వరకు నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్ గా హైదరాబాద్ ను పిలిచేవారు... దేశంలోనే ఫుట్ బాల్ ఆటను ఆదరించి అగ్రశేణి క్రీడాకారులను హైదరాబాద్ అందించింది... బీఎన్ మల్లిక్ ఒక స్ప్రె మాస్టర్.. నిఘా వ్యవస్థను తీర్చిదిద్దడంలో బీఎన్ మల్లిక్ ది కీలక పాత్ర.. టోర్నమెంట్ లో 34 జట్లు అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.. దేశం నలుమూల నుంచి క్రీడాకారులు తరలివచ్చి మంచి ప్రదర్శనను కనపర్చిన వారందరికి అభినందనలు.. 1956 లో ఒలంపిక్స్ లో ఆడిన ఫుట్ బాల్ జట్టులో ఏడుగురు క్రీడాకారులు హైదరాబాద్ కు చెందిన వారు.. హైదరాబాద్ పోలీస్ ఫుట్ బాల్ టీం కి కూడా దేశంలో




మంచి పేరుంది.. యువత నెమ్మదిగా క్రీడలకు దూరం అవుతున్నారు.. క్రీడా మైదానాలను వదిలిపెట్టి యువత తప్పు చేస్తున్నారు.. సౌత్ కొరియా లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ని నేను సందర్శించాను.. 30 ఎకరాల్లో ఉన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ అనేక బంగారు పతకాలు సాధించింది.. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఒక్కరు కూడా బంగారు పతకం సాధించలేకపోయాం.. 4 కోట్ల జనాభా ఉన్న సౌత్ కొరియా దేశం 30 కి పైగా పతకాలు సాధించింది.. సౌత్ కొరియాలో ఒక్క అమ్మాయి 2 బంగారు పతకాలు సాధిస్తే ఇంత పెద్ద దేశం ఒక్క పతకాన్ని తెచ్చుకోలేకపోయింది.. అంతర్జాయతీ స్థాయిలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నాం.. ప్రైవేట్,పబ్లిక్ భాగస్వామ్యంలో ఏర్పాటయ్యే ఈ యూనివర్సిటీలో ప్రముఖ క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు బోర్డు మెంబర్స్ గా ఉన్నారు.. పబ్ ,డ్రగ్ కల్చర్ లోకి వెళ్తున్న యువతను తిరిగి క్రీడా మైదానాల్లోకి రప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాను.. బాగా చదువుకునే యువతనే డ్రగ్స్ బారిన పడుతున్నారు.. పంజాబ్ యువత డ్రగ్స్ బారి



పడ్డారు.. దేశ స్వాతంత్ర్య కోసం ఒకప్పుడు వీరులను పంజాబ్ అందించింది.. మరో పంజాబ్ గా ఈ ప్రాంతాన్ని కానివ్వం.. నేరాల తీరు ఇప్పుడు మారిపోయింది.. ఏఐ డబల్ ఎడ్జ్ వెపన్ గా మారింది.. డ్రగ్స్ , సైబర్ నేరాలు పోలీసులకు సవాల్ గా మారాయి.. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులది.. దేశం కోసం ఏమైనా చేయడానికి మనందరం సిద్ధంగా ఉండాలి.. దేశ యువత సరైన దశలో వెళ్లకపోతే భవిష్యత్తులో తీరని నష్టం జరుగుతుంది.. యువతకు మార్గదర్శనం చేయాలనే హైదరాబాద్ కు మెస్సీని తీసుకువచ్చాను.. ఎస్సీ, ఆదివాసీ పిల్లలకు మెస్సీతో కలిసి ఫుట్ బాల్ ఆడే అవకాశం కల్పించాం. బాక్సింగ్ ఛాంపియన్ నిక్కత్ జరీన్ కు గ్రూప్ 1 ఉద్యోగం తో పాటు 2 కోట్ల నగదు పురస్కారం అందించాం.. 10 వ తరగతి ఫెయిల్ క్రికెటర్ సిరాజ్ కు గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వడానికి అర్హత లేకపోయినా అన్ని నిబంధనలు సడలించి డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం.. ఫారా ఒలింపిక్స్ లో రాణించిన దీప్తి జురాంజి కి గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చాం.. క్రీడల్లో రాణించే తెలంగాణ యువతకు ఉద్యోగాలు తప్పకుండా వస్తాయి.. నాది హామీ

## జేఎన్టీయూలో బాంబు కలకలం: ఈమెయిల్ ద్వారా వీసీకి బెదిరింపు!

**ముద్ర కూకట్‌పల్లి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 : :** నగరంలోని ప్రసిద్ధ విద్యాసంస్థ కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్టీయూ)లో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం సృష్టించింది. మంగళవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఒక ఈమెయిల్ వచ్చింది. ఆ మెయిల్‌లో వర్సిటీ ప్రాంగణంలో బాంబు అమర్చినట్లు హెచ్చరిక ఉండటంతో యాజమాన్యం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

### రంగంలోకి దిగిన పోలీసులు

బాంబు బెదిరింపు సమాచారం అందిన వెంటనే అప్రమత్తమైన వర్సిటీ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సైబరాబాద్ పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన క్యాంపస్‌కు చేరుకున్నారు.

### గాలింపు చర్యలు

పోలీసు బృందాలు విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విభాగాలు, తరగతి గదులు, పరిపాలనా భవనం మరియు హాస్టల్




ప్రాంగణాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ముందస్తు జాగ్రత్తగా విద్యార్థులను, సిబ్బందిని భవనాల నుండి ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు .... మేము ఈమెయిల్ మూలాలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి" అని పోలీసులు తెలిపారు.

### ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. క్యాంపస్ వెలుపల భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు సమాచారం తెలుసుకోవడానికి ఆతురత ప్రదర్శించారు. ప్రస్తుతం జేఎన్టీయూ పరిసరాల్లో భారీ పోలీస్ బందోబస్తు కొనసాగుతోంది. ఇది కేవలం ఆకతాయిల పనా లేదా దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. పూర్తి వివరాలు గాలింపు ముగిసిన తర్వాత తెలిసే అవకాశం ఉంది.

## "రైతు నేస్తం' కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**రైతులతో ముఖాముఖి మాట్లాడి యూరియా యాప్ పై వారి అభిప్రాయాలు సేకరించిన మంత్రి తుమ్మల**

**యూరియా ఆప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు**

**రైతులు యూరియాను శాస్త్రీయంగా వాడాలి- మంత్రి తుమ్మల**

**అధిక యూరియా వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది, చీడల పీడ పెరుగుతుంది - మంత్రి తుమ్మల**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రి.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు.



### మంత్రిగారిని కలిసిన హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం:

ఈ రోజు సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ వైద్య సేవలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**భద్రాద్రి కొత్తగూడెం టీవీవీపీ ఆసుపత్రులకు అత్యధిక అవార్డులు**

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07 (వార్త సంధ్య) :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రకటించిన అవార్డుల్లో గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం విశిష్ట స్థానం సంపాదించింది. జిల్లా డీసీహెచ్ఎస్ డా. రవి బాబు పరిధిలోని వైద్య విధాన పరిషత్ (టివివిపి) ఆసుపత్రులు అత్యధిక అవార్డులు సాధించడం విశేషం. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, సమయోచిత వైద్య సేవలు అందించడంలో చూపిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ రోజు అవార్డుల ప్రదానం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ ఒ హెల్త్ శ్రీమతి సంగీత, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో సిహెచ్ సీ పాల్వంచ కు చెందిన




డా. శైలేష్ కుమార్ ( సిఎఎస్-ఆర్థో), డా. పి. రామ్ ప్రసాద్ (డి - అనస్తీషియా), ఏరియా హాస్పిటల్ భద్రాచలం నుంచి డా. క్రపా విజయ్ (డివైసిఎస్-పెడియాట్రిక్స్), నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి కృష్ణవేణి, ఎ బి ఏ ఎస్ సేవలలో ఎ. వెంకట రావు (98%), అలాగే ల్యాబ్ సేవల విభాగంలో భద్రాచలం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ కృష్ణ ఉన్నారు. ఏరియా హాస్పిటల్ మనుగూరు నుంచి నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి మానస , సీఎంఎస్ ఇంచార్జ్ ఫార్మాసిస్ట్ గ్రేడ్--× శ్రీమతి ఏ. శారధ అవార్డులు అందుకున్నారు. అదనంగా భద్రాచలం, మనుగూరు, చర్ల వంటి గిరిజన ప్రాంతాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ ట్రైబల్ ఏరియా" విభాగంలో డీ సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవి బాబు మూడు అవార్డులు ఆయా సూపరింటెండెంట్లు అయిన రామ కృష్ణ,గౌరీప్రసాద్, సాయి వర్ధన్ లతో కలిసి అందుకున్నారు. జిల్లా టీవీవీపీ ఆసుపత్రులు ఇప్పటికే పలు సందర్భాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు పొందగా, ఈ అవార్డులు గిరిజన ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచాయి.

## ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం లో హెల్త్ రన్

### పాల్గొన్న మేయర్ మూడ్ గణేష్, ఎస్కే సాబీర్ పాషా




**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 07 (వార్త సంధ్య) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు భారీ స్థాయిలో హెల్త్ రన్ కార్యక్రమం నిర్వహించరు. ఆరోగ్యం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వ్యాధులను ముందుగానే నివారించుకోవడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవడం వంటి ముఖ్య లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా , కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ హాజరై హెల్త్ రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యం మన జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశమని, ప్రతీ ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయడం, సరైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) కొత్తగూడెం నుండి ప్రకాశం స్టేడియం వరకు నిర్వహించిన ఈ హెల్త్ రన్‌లో విద్యార్థులు, వైద్యులు, నర్సులు, ఆశా వర్కర్లు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న వారందరూ ఆరోగ్య సందేశాలతో నినాదాలు చేస్తూ ఉత్సాహంగా రన్‌ను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి యశోద హాస్పిటల్ సహకారం అందించగా, నిర్వహణలో వైద్య సిబ్బంది సమన్వయం చూపించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ హెల్త్ రన్ ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెరిగి, సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా మారాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## దళిత సేవలకు దక్కిన గౌరవం
## పాకనాటి రాజుకు 'దళిత రత్న' అవార్డు



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 07( వార్త సంధ్య ) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాల్లో సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రముఖులను 'దళిత రత్న' అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా దుబ్బాక మండలం గోసానుపల్లి గ్రామానికి చెందిన మాల మహానాడు సిద్దిపేట జిల్లా నాయకుడు పాకనాటి రాజు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్ చేతుల మీదుగా ఆయనకు అవార్డు అందజేశారు. జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం కృషి చేసిన వారిని గౌరవించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాకనాటి రాజు చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఈ అవార్డు ఆయన సమాజ సేవకు గుర్తింపని పేర్కొన్నారు. పాకనాటి రాజు మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు, పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి అభివృద్ధిపై కమిషనర్ సృజనకు బండి రమేష్ వినతి



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కోరారు. మంగళవారం ఆయన సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ను కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ. నియోజకవర్గంలోని పలు బస్తీలు, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ మరియు తాగునీటి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన డిమాండ్లు:** మౌలిక సదుపాయాలు: బస్తీల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించి, నూతన రహదారులను నిర్మించాలి.

**కమ్యూనిటీ హాల్స్:** బస్తీల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి, వాటిని స్థానిక ప్రజలకు మరియు మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురావాలి.

**పెండింగ్ పనులు:** గతంలో ప్రారంభమై అర్ధాంతరంగా ఆగిపోయిన పనులను వేగవంతం చేయాలని, మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జితే పీర్ దర్గా గంధ మహోత్సవం
## : పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** బాచుపల్లిలోని హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం (శాండల్ షరీఫ్) సందర్భంగా సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్ కాలనీల నుండి ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం దర్గాకు సమర్పించే పవిత్రమైన చాదర్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులందరికీ గంధ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్‌లో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం గర్వకారణమని, ఈ ఐక్యత ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, సమ్మద్, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, బాబాన్, గౌస్, ఖలీమ్, నాగరాజు, సాయి, మెహబూబ్, ఇర్ఫాన్ లతో పాటు కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** ఈ సంవత్సరం థీమ్ " ఆరోగ్య రంగంలో శాస్త్రం, సహకారం, ఆధారిత నిర్ణయాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకపోవడం మాత్రమే కాదు, శారీరక, మానసిక, సామాజికంగా ఆరోగ్యంగా ఉండడం. ప్రజల ఆరోగ్యమే అభివృద్ధి చెందిన సమాజానికి బలమైన పునాది. ప్రభుత్వ డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్ సేవల వల్లే ప్రజల ఆరోగ్యం రక్షితంగా ఉంది. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో సేవలందించిన వైద్య సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రాథమిక స్థాయి నుంచి సూపర్ స్పెషాలిటీ స్థాయి వరకు ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తున్నాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మానవ వనరులు, ఔషధాలు, డయాగ్నోస్టిక్ సేవలను మెరుగుపరుస్తున్నాం. జీవనశైలిలో వచ్చిన మార్పులు, ఆహారపు అలవాట్లు, కాలుష్యం తదితర కారణాలతో డయాబెటిస్, బీపీ, గుండె, మూత్రపిండాలు, క్యాన్సర్ వంటి నాన్ కమ్యునికెబుల్ వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ వ్యాధులు ప్రజలపై ఆర్థిక భారం పెంచుతున్నాయి.ఈ వ్యాధులను ఎదుర్కొనేందుకు ప్రివెంటివ్, ప్రమోటివ్, క్యూరెటివ్, రిహాబిలిటేటివ్ విధానంతో సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తున్నాం.రాష్ట్రవ్యాప్తంగా ఎన్ సి డి క్లినిక్స్, డే కేర్ క్యాన్సర్ సెంటర్లు, పాలియేటివ్ జెరియాట్రిక్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. డయాలిసిస్ సేవలను విస్తరిస్తూ కొత్తగా 79 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. 109 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి అత్యవసర సేవలను బలోపేతం చేస్తున్నాం. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడేందుకు ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. రూ.1100 కోట్ల వ్యయంతో నాలుగు స్థాయిల ట్రామా కేర్ వ్యవస్థను అమలు చేయబోతున్నాం. అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తూ 213 కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈ నిర్ణయంతో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సమయాన్ని గణనీయంగా తగ్గించాం. త్వరలో మరిన్ని అంబులెన్సులను అందుబాటులోకి తీసుకువస్తాం. 10 నిమిషాల లోపు ఘటనా స్థలానికి అంబులెన్స్ చేరుకునే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఈరోజు క్యాన్సర్‌ను నోటిఫైబుల్ వ్యాధిగా ప్రకటిస్తున్నాం. క్యాన్సర్ రిజిస్ట్రీ ద్వారా ఖచ్చితమైన డేటాతో మెరుగైన ప్రణాళికలు రూపొందిస్తాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ల ద్వారా చికిత్సను ప్రజలకు చేరువ చేశాం. ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో పాలియేటివ్ కేర్ అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈరోజు నిమ్స్ లో అత్యాధునిక సేవలను ప్రారంభించాం. రాష్ట్రంలో రీజినల్ క్యాన్సర్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసే దిశగా ముందుకు సాగుతున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. ఆస్ట్రియా జనిక తో కలిసి 20 ప్రభుత్వ హాస్పిటళ్లలో లంగ్ క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పై పైలట్ ప్రాజెక్ట్‌ను త్వరలో ప్రారంభించుకుంటున్నాం. ఇందుకోసం ఈరోకు ఆస్ట్రాజెనెకాతో ఒప్పందం చేసుకున్నాం. ప్రతి పౌరుడికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే దిశగా చర్యలు ప్రారంభించాం. 46 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.పోర్టల్‌ను ప్రారంభించాం. చట్టాల అమలుకు ప్రత్యేక పోర్టల్స్ తీసుకొచ్చాం. పారదర్శకత, నాణ్యత, బాధ్యతాయుత వ్యవస్థను తయారు చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ సేవలను విస్తరిస్తూ ప్రజల ఆర్థిక భారం తగ్గిస్తున్నాం. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం కొత్త ఆరోగ్య పథకాన్ని తీసుకొస్తున్నాం. జిల్లా స్థాయిలోనే 80 శాతంవైద్య అవసరాలు తీర్చే లక్ష్యంతో సెకండరీ హెల్త్‌కేర్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. టీమ్స్ఆసుపత్రులు, వరంగల్ హెల్త్ సిటీ, కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నాం. నిమ్స్ లో 2000 పడకల కొత్త భవనం నిర్మాణం జరుగుతోంది. ఆరోగ్యశాఖలిఅ రెండు సంవత్సరాల్లో 10 వేల పోస్టులు భర్తీ చేశాం.ఇంకా 7 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.ప్రభుత్వ ఆసుపత్రులు పేదలకు ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వచ్చే వారంతా పేద, మధ్య తరగతి ప్రజలు.. ప్రతి రోగిని గౌరవంతో, ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. క్యాన్సర్, ఇతర వ్యాధులపై పోరాటం కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం.







## పెద్ద చీకోడ్ గ్రామంలో భజన మండలి
## ( జై శ్రీరామ్ )కార్యక్రమం ఘనంగా టీటీడీ కాసుల పంపిని



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 07(వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో జానపద వృత్తి కళాకారుల సంఘం (జై శ్రీ రామ్) ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన పవిత్ర కాసులను గ్రామానికి తీసుకువచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పాలక వర్గ సభ్యులకు కాసులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమిరే నరేష్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు మహమ్మద్ షరీఫ్ పాషా, కంకణాల రాజు, కుంబాల రాజు, బండ అనిల్, బండ రజిత-నర్సింలు పాల్గొన్నారు. భజన మండలి సభ్యులు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, టిటిడి నుంచి తీసుకువచ్చిన కాసులు, కుంకుమ, పసుపును గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భజన మండలి (జైశ్రీరామ్ )నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమానికి గ్రామ పాలక వర్గ సభ్యులు కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా జానపద వృత్తి కళాకారుల సంఘం గ్రామ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. చివరగా భజన మండలి (జై శ్రీ రామ్ )సభ్యులు గ్రామ పాలక వర్గానికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

## కట్కూరి మంగమ్మ మరణం పట్ల సంతాపం



**మునుగోడు :ఏప్రిల్ -07 (వార్త సంధ్య):**మునుగోడు మండలం చోల్లేడు గ్రామానికి చెందిన కట్కూరి మంగమ్మ గారు స్వర్గస్తులైన విషయం తెలిసి గ్రామస్థులు మరియు కుమ్మరి సంఘం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మునుగోడు మండల కుమ్మరి సంఘం కన్వీనర్ కంభంపాటి భూపాల్ మాట్లాడుతూ మంగమ్మ గారి మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో చో ల్లేడు గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు కట్కూరి నరేందర్, ఉపాధ్యక్షులు కట్కూరి నాగరాజు, గౌరవ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి శ్రీను తదితరులు గ్రామ కుల పెద్దలు మరియు గ్రామ ప్రజలతో కలిసి హాజరై మంగమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సిపిఐ పార్టీ నిధి సేకరణలో
## భాగంగా బొత్తలగూడెంలో ఇంటింటి ప్రచారం



**మునుగోడు: ఏప్రిల్ -07 (వార్త సంధ్య):** మునుగోడు మండలం చలిమెడ గ్రామ పంచాయతీ పరిధిలోని బొత్తల గూడెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పార్టీ నిధి సేకరణ కార్యక్రమం రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విరాళాలను సేకరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తున్న పార్టీని బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యానంతరం నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నీడలో అణగారిన వర్గాల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, పేదవాడికి కూడు, గూడు, నీడ కల్పించడం కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్మించిన చరిత్ర కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, బొమ్మరబోయిన లాలు,మండల పార్టీ కార్యదర్శి చాపల శ్రీను,గ్రామ సర్పంచ్ బండమీది యాదయ్య, శాఖ కార్యదర్శి నందిపాటి అశోక్,మంత నరసింహ,వనం దాసు,వనం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## జగిత్యాలలో విషాదం...
## గుండె పోటుతో పదేళ్ల చిన్నారి మృతి

### శోక సంద్రంలో కుటుంబ సభ్యులు



**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఏప్రిల్ 7(వార్త సంధ్య):** గుండె పోటుతో పదేళ్ల చిన్నారి మృతి చెందిన విషాదకర సంఘటన జగిత్యాలలో చోటు చేసుకుంది. జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామానికి చెందిన తోపారపు నిషాంత్ (10) బాలుడు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. మూడో తరగతి చదువుతున్న చిన్నారి ఇలా అనూహ్య రీతిలో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నిషాంత్ తల్లిదండ్రులు చంద్రశేఖర్, నవిత కాగా తండ్రి చంద్రశేఖర్ జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో డివిజనల్ స్థాయి సమావేశం.



**తిరువూరు,ఏప్రిల్07(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు తిరువూరు ఆర్.డి.ఓ. ఎ.కుమార్.ఈ సమావేశంలో భాగంగా సంబంధిత శాఖల అధికారులకు క్రింది సూచనలు అయన ఇచ్చారు. వ్యవసాయ శాఖకు చెందిన సహాయ సంచాలకులు( ఎ.డి) మరియు వ్యవసాయ అధికారి (ఎ.ఓ)లకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ వసతి గృహాలలో (హాస్టల్స్) విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించబడేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసి, అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖకు సూచిం చారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎండాకాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశం అనంతరం పై సూచనలను కచ్చితంగా అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆర్డీవో ఆదేశించారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



**రాయికల్ మండల ఏప్రిల్ 7(వార్త సంధ్య):** రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతలూరు గ్రామంలో గల రెండు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వేడుకల పేరా డబ్బులు వృథా చేసే బదులు అర్హులైన పేదలకి చేతనైనంత సహాయం అందించాలని సూచించారు . అనంతరం గ్రామనాయకులు భానోత్ రామేష్ మాట్లాడుతూ పేదల పట్ల మానవత్వంతో స్పందిస్తూ గత అనేక సంవత్సరాలుగా కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని సాటి మనిషికి సహాయం చేయాలనుకునే మంచి గుణం ఉండడం హర్షనీయం ఆయన అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, సుధాకర్, వాసరి రవి,కళ్లెం శ్రీనివాస్ చింతకుంట సాయికుమార్, ఇమ్మడి విజయ్ కుమార్,యాచమనేని కిరణ్ బాబు, పడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మామిడి పండ్లు కొంటున్నారా?

**అయితే ఈసారి ఇలా చెక్ చేసి తీసుకోండి!**

**మార్కెట్‌లోకి విరివిగా మామిడి పండ్లు**

**రసాయనాలతో మాగబెడుతున్న వ్యాపారులు**

**తనిఖీలను ముమ్మరం చేస్తున్న హెచ్ ఫాస్ట్**

**మగ్గించిన మామిడి పండ్లు తింటే ఇక అంతే సంగతులు!**



ఎండాకాలం అంటే వెంటనే గుర్తొచ్చేది మామిడి పండ్లు. బయట మార్కెట్లో పసిడి వర్ణంలో నిగనిగలాడే పండ్ల సందడే అప్పుడే మొదలైంది. వాటిని చూస్తుంటేనే నోరూరాల్సిందే. అలా అని తొందరపడి కొనుగోలు చేయొద్దు. ఆ పండ్లు రసాయనాలతో మగ్గించినవా? లేక సహజసిద్ధంగా పండివనా అనేది ఎంత మందికి తెలుసు. కనీసం తెలుసుకునేందుకు కూడా ప్రయత్నించరు. వ్యాపారులు కొందరు స్వార్థపరులైన వారూ ఉంటారు. మరికొందరు మంచివాళ్లు ఉంటారు. వ్యాపారం లాభం రావడం కోసమని విషతుల్యమైన రసాయనాలను వినియోగించి కృత్రిమంగా పండ్లను మగ్గిస్తున్నారు. ఇలాంటి పండ్లు తీసుకోవడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

**మగ్గించినవి తింటే ఇక అంతే సంగతులు :** సాధారణంగా సహజసిద్ధంగా పండించిన పండు పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉంటుంది. అదే కెమికల్స్ వేసి మగ్గించినవి అయితే పసుపు పచ్చగా ఒకే రంగులో ఉంటాయి. పండు లోపల పచ్చిగా ఉండి విషతుల్యంగా మారుతాయి. ఇలాంటి పండ్లు తినడం వల్ల గొంతులో, కడుపులో మంట, వికారం, వాంతులు, విరోచనాలు వంటి సమస్యలు వెంటనే రావడంతో పాటు దీర్ఘకాలిక నాడీ వ్యవస్థ దెబ్బతినడం, శ్వాసకోసం ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సహజ పద్ధతికి కొంత సమయం :** అరటి, మామిడి, దానిమ్మ వంటి పండ్లను సహజంగా మగ్గిస్తే రుచితో పాటు శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు అందిస్తాయి. కృత్రిమంగా మగ్గించి పండ్లు మార్కెట్‌కు టన్నుల కొద్దీ మామిడి పండ్లు వచ్చి చేరుతాయి. సమ్మర్‌లో ఈ రెండు నెలలు ఉండటంతో వాటిని సహజ పద్ధతిలో మగ్గించడానికి కొంత సమయం పడుతుంది. అందుకే వ్యాపారులు రసాయనాలను వినియోగిస్తారు. కొందరు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ వ్యాపారుల పట్ల హైదరాబాద్ పోలీసులు ఇప్పటికే నిఘా పెంచారు. కల్తీ మామిడి పండ్లపై హెచ్-ఫాస్ట్ నిఘా ఉంటుంది. నిబంధనలను వ్యతిరేకంగా వ్యవహరించేవారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ సజ్జనర్ హెచ్చరిస్తున్నారు. ఎక్కడైనా సరై కల్తీ మామిడి పండ్ల సమాచారం తెలిస్తే డయల్ 100గానీ, హెచ్-ఫాస్ట్‌నంబరు 8712661212 కు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

**కల్తీ లేని పండ్లను ఇలా గుర్తించండి :** బకెట్ నీళ్లలో మామిడి పండ్లు వేస్తే సహజంగా పండినవి నీట మునిగిపోతాయి. అవే కెమికల్స్ తో వేసి పండించినవి అయితే పైకి తేలుతాయి.సహజంగా పండిన పండును ముక్క దగ్గర పెట్టుకుంటే కమ్మని వాసన వస్తుంది. అదే కల్తీదైతే వాసవే ఉండదు.

**అధికారులు తనిఖీలు చేయాల్సిందే :** ఈ రెండు నెలలే మామిడి పండ్ల విక్రయాలు జోరుగా ఉంటాయి. ఇదే సమయంలో వ్యాపారులు కృత్రిమంగా మాగబెట్టిన పండ్లను విక్రయిస్తున్నారు. ఎక్కువ మంది వ్యాపారులు లాభాల కోసం ఇలా రసాయనాలను వినియోగించి మార్కెట్లో పండ్లను విక్రయిస్తున్నారు. అలాంటి వారిని గుర్తించడం కోసం ఆహార భద్రతా అధికారులు తనిఖీలు చేయాల్సిందే. చెప్పినంత సులువుగా నిబంధనలు అమలు కావు కదా? ఈ మేరకు మామిడి పండ్లను ఇష్టరీతిన అమ్ముతూనే ఉన్నారు. వినియోగదారులు కొంటూనే ఉన్నారు.

**నగరంలో రంగంలో దిగిన హెచ్-ఫాస్ట్ :** ఇటీవల హైదరాబాద్‌లో అధికారులు తనిఖీలు చేశారు. అక్కడ తెలిసిందేంటంటే చాలా మంది వ్యాపారులు ఆ పండ్లను మాగబెడుతున్నారని సమాచారం. ఇప్పటికే కొందరిని అరెస్టు చేసినట్టు కూడా తెలిసింది. ఏపీ నుంచి వచ్చిన కాయలను ఈ విధంగా మాగబెడుతున్నారని గుర్తించారు. దానిలో డైమండ్ రైప్ ఇథిలిన్‌ను పరిమితికి మించి వాడారు. ఇలా ఈ ఒక్కే చోటే కాదు. దాదాపుగా అన్ని మార్కెట్‌లో ఇదే పరిస్థితి ఉంది.

# అందమైన అమ్మాయిల పేరుతో యువకులకు వలపు వల

**డేటింగ్ యాప్స్‌తో మోసపోతున్న అమాయకులు**

**డేటింగ్ యాప్స్‌తో మోసపోతున్న అమాయకులు**

**అశ్లీల వీడియో ప్లే చేస్తూ స్క్రీన్ రికార్డ్ చేస్తున్న నేరగాళ్లు**

**బంధువులకు వీడియో పంపిస్తామని డబ్బులు వసూలు**



ఒంటరిగా ఉన్నారా ? ఇంకెందుకు ఆలస్యం. ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి అంటూ ప్రారంభిస్తారు. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడొచ్చు అంటూ కవ్విస్తారు. అర్ధరాత్రి రెండైనా సరే సరదాగా మాట్లాడొచ్చు అంటూ వలపు వల విసురుతారు. అది నిజమని నమ్మి ఆ యాప్స్ డౌన్‌లోడ్ చేసావా ఇక అంతే సంగతులు. ఆ యాప్స్ ఇన్‌స్టాల్ చేయడమంటే ప్రమాదాన్ని కోరి కొని తెచ్చుకోవటమేనని పోలీసులు చెబుతున్నారు. ఇంతకీ ఏంటా యాప్స్? పరిచయాల పేరిట అమాయకులను ఎలా మోసం చేస్తున్నాయి ? ఇప్పుడు తెలుసుకుందాం.

**కేసుగాళ్ల కొత్త పన్నాగాలు :** ఇటీవల కాలంలో ఏ సామాజిక మాధ్యమంలో చూసినా డేటింగ్ యాప్స్ యాడ్స్‌యే దర్శనమిస్తున్నాయి. ఏఐ సాంకేతికతతో అమ్మాయిల వీడియోలు సృష్టించి యువకులకు వలపు వల విసురుతున్నారు. అమ్మాయిలతో మాట్లాడాలంటే ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ పెద్ద ఎత్తున యాడ్స్ ప్రసారం చేస్తున్నారు. కానీ ఇదంతా కేటుగాళ్ల పన్నాగం అని తెలియక అమాయక ప్రజలు ఆ యాప్‌లు డౌన్‌లోడ్ చేసి లక్షల రూపాయలు కోల్పోతున్నారు.

**వీడియో మార్ఫింగ్ చేసి డబ్బులు డిమాండ్ :** హైదరాబాద్‌కు చెందిన ఓ ఐటీ ఉద్యోగికి డేటింగ్ యాప్‌లో ఒక యువతితో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజుల చాటింగ్ తరువాత ఆమెతో వీడియో కాల్‌కు అంగీకరించాడు. కాల్ సమయంలో అవతలి వైపు అశ్లీల వీడియో ప్లే చేస్తూ, అతని ముఖాన్ని స్క్రీన్ రికార్డ్ చేశారు. తర్వాత ఆ వీడియోను మార్ఫింగ్ చేసి మీ కుటుంబ సభ్యులకు పంపుతామని అతడిని బెదిరించి బాధితుడి నుంచి దశల వారీగా మూడు లక్షల రూపాయలు వసూలు చేశారు. ఇంకా డబ్బు కావాలని డిమాండ్ చేయడంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

**వీడియో కాల్ ద్వారా ట్రాపింగ్ :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఓ వ్యాపారవేత్త డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తి సూచనతో ఒక ప్రత్యేక యాప్‌ను డౌన్‌లోడ్ చేశాడు. ఆ యాప్ డౌన్‌లోడ్ చేశాక ఫోన్ హ్యాక్ అయ్యి కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం హ్యాకర్ల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అనంతరం వీడియో కాల్ ద్వారా ట్రాప్ చేసి అతన్ని బెదిరించి ఐదు లక్షల రూపాయలకుపైగా వసూలు చేశారు. అయినప్పటికీ బెదిరింపులు కొనసాగడంతో చివరకు పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. ఇలాంటి కేసుల్లో నేరగాళు నకిలీ ప్రొఫైల్స్, ఏఐ వీడియోలు, ఫేక్ యాప్స్ ఉపయోగిస్తూ బాధితులను ఉచ్చులో పడేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో టార్గెట్ చేస్తూ, ఒకసారి డబ్బు ఇచ్చిన తర్వాత వరుసగా మరిన్ని డిమాండ్లు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఇలాంటి యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు."ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ యాప్, చాటింగ్ యాప్స్ పేరుతో ఏఐ జెనరేట్‌లో వీడియోస్ వచ్చాయి. అందులో అమ్మాయిలతో, ఆంటీలతో చాటింగ్ చెయవచ్చు. ఈ యాప్స్ సెక్యూర్‌గా ఉంటాయని చెప్పి నమ్మిస్తారు. ఇది హనీట్రాప్ కావచ్చు. ఇలాంటి విషయంలో చాలా జాగ్రత్తగా వహించాలి. ఇటువంటి యాప్స్‌పైకి బాగానే కనిపిస్తాయి. కానీ మీ డేటా అంతా వాళ్లు ట్రాప్ చేస్తారు. ఆ తర్వాత వారు మీ నుంచి డబ్బు డిమాండ్ చేస్తారు"- అరవింద్ బాబు, డీసీపీ , హైదరాబాద్ సైబర్ క్రైమ్

**ఫేక్ యాడ్స్‌పై చట్టప్రకారం చర్యలు :** యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కారని ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే కుట్ర దాగి ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. సైబర్ వలలో చిక్కుకుంటే భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# నమ్మకంగా ఉంటూ బంగారం చోరీ

**పోలీసుల విచారణలో బయటపడ్డ అసలు విషయం**

**నమ్మకంగా ఉంటూ చోరీ చేసిన పనిమనిషి**

**అనుమానం రాకుండా రోజూ కొన్ని ఆభరణాలు చోరీ**

**పోలీసుల విచారణలో బయటపడ్డ అసలు విషయం**

**కుమార్తెతో కలిసి చోరీ**



ఇంట్లో దొంగలు పడ్డారని తెలిస్తే, ఎవరైనా సరే కంగారు పడతారు. కానీ ఆ ఇంట్లో దొంగలు పడ్డట్టు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదు. తలుపులు పగలకొట్టలేదు. లాకర్లు ధ్వంసం చేయలేదు. కానీ బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మాత్రం మాయం చేశారు. వేసిన తలుపులు వేసినట్టే ఉంటే ఆ ఇంట్లో దొంగతనం ఎలా జరిగిందో తెలియక ఆ కుటుంబీకులు తలలు పట్టుకున్నారు. ఇంతకీ ఆ ఇంట్లో చేతివాటం ప్రదర్శించిన వారెవరు ? అతినమ్మకమే ఆ కుటుంబం కొంపముంచిందా ?

**నమ్మకంగా ఉంటూ బంగారం చోరీ :** మీరు ఊరెళ్తున్నారా ? అయితే పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లండి. ఇది మొన్నటి దాకా వినిపించిన మాట. మీ ఇంటి పరిసరాల్లో చోరీలు జరగకుండా ఉండాలంటే సీసీ కెమెరాలు పెట్టుకోండి ఇది నిన్నటి మాట. కానీ వాటికి పూర్తి భిన్నంగా ఇంట్లో నమ్మకంగా ఉంటూనే దొంగతనం చేస్తే అవును ఆదిలాబాద్ జిల్లాలో అలాంటి ఘటనే జరిగింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని టీచర్స్ కాలనీలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రేమ్ సింగ్ భార్య, కుమార్తెతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇంట్లో బీరువా తాళాలు ఒక్కొక్కరి దగ్గర ఒక్కోటి ఉంటుంది. అయితే గత నెల 16న శుభకార్యానికి వెళ్లి వచ్చిన తరువాత బంగారం, వెండి నగలను బీరువాలో భద్రపరిచారు.అనుమానంతో బీరువా తెరిచి చూడగా షాక్ : ఇటీవల బీరువా దగ్గర గోల్డ్ రింగ్ కింద పడటం చూసిన ఇంటి యజమానులు అనుమానంతో బీరువా తెరిచి చూసి కంగుతిన్నారు. 10 తులాల బంగారం, 10 తులాల వెండి మాయం అయ్యేసరికి ఆందోళనకు గురై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు టెక్నికల్ ఆధారాలు సేకరించే క్రమంలో పనిమనిషి లక్ష్మీ మీద అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించే సరికి అసలు నిజం బయటపడింది. తానే బంగారం చోరి చేశానని పనిమనిషి అంగీకరించింది."ఉదయం ఒక రింగ్ కింద పడింది. ఆ అనుమానంతో బీరువా తీసి చూస్తే మొత్తం 10 తులాల బంగారం మాయమైంది. మొత్తం టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా చెక్ చేయగా ఇంట్లో పని మనిషిపై అనుమానం వచ్చి ఆడగటంతో ఆమె ఒప్పుకుంది" - అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ ఎస్పీ

**పని మనుషులతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక :** ఇటీవల శుభకార్యానికి వెళ్లి వచ్చిన యజమానులు బీరువాలో బంగారు ఆభరణాలు భద్రపరచడం పని మనిషి కంట పడింది. బంగారాన్ని చూసేసరికి ఆమెలో దుర్బుద్ధి పుట్టింది. ఎలాగైనా సరే వాటిని కాజేయాలనుకుంది. ఈ క్రమంలోనే నకిలీ తాళం చెవి చేయించి ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా రోజుకు కొన్ని బంగారు ఆభరణాలు చోరీ చేసింది. ఈ చోరీల్లో పని మనిషి కుమార్తె కూడా పాలుపంచుకుంది. పని మనిషి, ఆమె కుమార్తెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇళ్లల్లో పని మనుషులను పెట్టుకునేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు."ఈ చోరీ చేసిన ఆమె పేరు లక్ష్మీ. ఆమె తనవద్ద ఉన్న డుప్లికేట్ తాళాన్ని వాడుకొని మెల్లమెల్లగా ఆ గోల్డ్ తీయడం మొదలు పెట్టింది. ఎలాంటి అనుమానం రాకుండా బంగారం తీసుకుని దాచిపెట్టుకుంది. ఆమె కుమార్తెతో కలిసి ఈ దొంగతనం చేసింది. ప్రస్తుతం ఇద్దరూ కస్టడీలో ఉన్నారు. జైలుకు వెళ్లారు. ఆదిలాబాద్ జిల్లాలో ఎవరైనా పనిమనిషిని పెట్టుకుంటే వారి వివరాలు మాకు చెప్పండి. మేము వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకుని, వారిపై పాత క్రిమినల్ కేసులు ఏమైనా ఉంటే తెలుసుకుని మీకు చెబుతాం"

# భారీ పెట్టుబడులు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7:** అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్ నుండి వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో సమావేశమైంది. ఈ ప్రతినిధి బృందంలో బీమా, ఆర్థిక సేవలు, వ్యవసాయం, సాంకేతిక రంగాలకు చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిపై ప్రతినిధి బృందానికి వివరించారు. 2014లో దేశంలోనే అత్యంత పిన్న రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ గత దశాబ్దకాలంలో విశేష పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల నుంచి గణనీయమైన పెట్టుబడుల వలన రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణా) ఆదాయం గణ నీయంగా పెరిగిందని చెప్పారు.



భారతదేశంలో నగరీకరణ వేగంగా జరుగుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని, దాదాపు మూడో వంతు జనాభా హైద రాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్నారని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను దేశంలోనే ఔషధ రాజధానిగా, సమాచార సాంకేతిక రంగంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వల్ల రక్షణ రంగ స్టార్టప్‌ల అభివృద్ధికి కూడా దోహదపడిందని చెప్పారు. అలాగే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు లో హైదరాబాద్ భారీ పెట్టుబడులను ఆకర్షించిందని, దేశంలో పేరుగాంచిన విద్యాసంస్థలు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సదుపాయాలు, బలమైన ఫిన్‌టెక్ పరిసర వ్యవస్థ ఇక్కడ ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వం, ప్రసిద్ధ వంటకాలు వంటి అంశాలు పెట్టుబడిదారులను ఆకర్షించే ముఖ్య కారణాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఉండి, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలని లక్ష్యంగా పెట్టు కున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ప్రోత్సహించడంలో ప్రతినిధి బృందానికి పూర్తి సహకారం అందిస్తుందని, తెలంగాణను గ్లోబల్ పెట్టు బడుల గమ్యస్థానంగా మార్చడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, మలాచీ బ్రియాన్ నుగెంట్, ఆర్ దీపక్ జోషి, దివదృష్ట్ సింగ్ (అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్), వివిధ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# వివిధ రంగాల్లో అభివృద్ధి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య)ఏప్రిల్ 7:** అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్ నుండి వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావుతో సమావేశమైంది. ఈ ప్రతినిధి బృందంలో బీమా, ఆర్థిక సేవలు, వ్యవసాయం, సాంకేతిక రంగాలకు చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిపై ప్రతినిధి బృందానికి వివరించారు. 2014లో దేశంలోనే అత్యంత పిన్న రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ గత దశాబ్దకాలంలో విశేష పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల నుంచి గణనీయమైన పెట్టుబడుల వలన రాష్ట్ర స్థూల ఉత్పత్తి ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్పారు. భారతదేశంలో నగరీకరణ వేగంగా జరుగుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని, దాదాపు మూడో వంతు జనాభా హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్నారని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను దేశంలోనే ఔషధ రాజధానిగా, సమాచార సాంకేతిక రంగంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వల్ల రక్షణ రంగ స్టార్టప్‌ల అభివృద్ధికి కూడా దోహదపడిందని చెప్పారు. అలాగే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు లో హైదరాబాద్ భారీ పెట్టుబడులను ఆకర్షించిందని, దేశంలో పేరుగాంచిన విద్యాసంస్థలు, ప్రపంచ స్థాయి ఆరోగ్య సదుపాయాలు, బలమైన ఫిన్‌టెక్ పరిసర వ్యవస్థ ఇక్కడ ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వం, ప్రసిద్ధ వంటకాలు వంటి అంశాలు పెట్టుబడిదారులను ఆకర్షించే ముఖ్య కారణాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఒకటిగా ఉండి, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులను ప్రోత్సహించడంలో ప్రతినిధి బృందానికి పూర్తి సహకారం అందిస్తుందని, తెలంగాణను గ్లోబల్ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, మలాచీ బ్రియాన్ నుగెంట్, ఆర్ దీపక్ జోషి, దివదృష్ట్ సింగ్ (అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్), వివిధ కంపెనీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## రెండవ కేసు -- సాగునీటి తక్షణ విడుదలకు కమిషన్ ఆదేశాలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 7 :** తెలంగాణ మానవ హక్కుల కమిషన్, డా. జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్య క్షతన, ఎస్సార్ నం.1372 ఒ 1373/ 2026 కేసుల్లో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, సంగారెడ్డి జిల్లాలోని ఘనపూర్ అనికట్ కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీరు విడుదల కాకపోవడంపై తీవ్రంగా స్పందిం చింది. సుమారు 20,000 ఎకరాల్లో సాగుచేసిన వరి పంట కోత దశలో ఉండగా, నీటి కొరత వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉన్నట్లు గమనించింది. ఈ పరిస్థితి రైతుల జీవనోపాధి, గౌరవప్రద జీవనం ఆహార హక్కులకు (భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద) భంగం కలిగిస్తుందని కమిషన్ అభిప్రాయపడింది. కాబట్టి, మానవ హక్కుల పరిరక్షణ చట్టం, 1993 లోని సెక్షన్ 18 ప్రకారం, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని తక్షణం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఎం. బయ్యారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి వనదుర్గ ప్రాజెక్టు (ఘనపూర్ అనికట్) కు 0.30 టీఎంసీనీటిని 12 రోజులపాటు విడుదల చేయాలని సిఫార్సు చేసింది. అలాగే, ఈ మేరకు చర్యల నివేదికను 30.04.2026 లోపు కమిషన్‌కు సమర్పించాలని ఆదేశించింది

## పులిపలుపుల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మునుగోడు: ఏప్రిల్ -07 (వార్త సంధ్య) :** మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ఈరోజు చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొటీ నారాయణ ,గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంక టేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తమ వరి ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టి,తాలు మరియు చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా తీసుకొచ్చి కొనుగోలు కేంద్రానికి అందజేయాలని కోరారు.అలా చేస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటవెంటనే ధాన్యం తూకం వేసి లోడింగ్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389,బి గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2369 చెల్లించబడుతుందని తెలిపారు.రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి గారు,మానిటరింగ్ ఆఫీసర్ రమేష్ గారు,ఉప సర్పంచ్ పందుల అంజయ్య గారు,వార్డ్ సభ్యులు కయిత కవిత వెంకన్న, పగిల్ల అనూష రాము నర్సింహా, బోలుగురి ఎల్లయ్య, గోలి లింగస్వామి, బోలుగిరి బిక్షం , అరుంధతి సాలయ్య ,గ్రామ రైతులు,వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నరసింహ,పిఏసిఎస్ సీఈవో సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు




అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే

మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.



**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండివెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# "క్రెడిట్ కార్డు ఖర్చులు" తగ్గించుకోవాలా?

ఈ 5 బెస్ట్ టిప్స్ తెలుసుకోవాల్సిందే!

క్రెడిట్ కార్డు వాడుతున్నారా?

ఇలా ఖర్చులు తగ్గించుకోండి!

అలా క్రెడిట్ స్కోర్ మెరుగుపరచుకోండి!




నేటి డిజిటల్ యుగంలో రోజువారీ ఆర్థిక కార్యకలాపాల కోసం క్రెడిట్ కార్డుల వినిమోగం బాగా పెరిగింది. నెలవారీ యుటిలిటీ బిల్లుల చెల్లింపు నుంచి ఆన్‌లైన్ షాపింగ్ పేమెంట్ వరకు ఎక్కువ మంది క్రెడిట్ కార్డులనే ఉపయోగిస్తున్నారు. అంతేకాదు, కంపెనీలు అందిస్తున్న రివార్డు పాయింట్లు, ఆఫర్లకు ఆకర్షితులై చాలా మంది ఒకటికి మించి క్రెడిట్ కార్డులు తీసుకుంటున్నారు. అయితే, చేతిలో ఎక్కువ కార్డులు ఉంటే అత్యవసర సమయాల్లో యూజ్ అవుతాయన్న మాట వాస్తవమే కానీ.. వాటిని వినియోగించడంలో చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్తగా ఉన్నా అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం ఖాయమంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు ఖర్చులు కంట్రోల్‌లో ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమంటున్నారు. ముఖ్యంగా ఈ ఐదు అంశాల విషయంలో జాగ్రత్తగా ఉంటే క్రెడిట్ కార్డు ఖర్చులు తగ్గించుకోవడమే కాకుండా క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవచ్చంటున్నారు. మరి, అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**1. క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో :**

మీ క్రెడిట్ కార్డు ఖర్చులు కంట్రోల్‌లో ఉన్నాయా? లేదా అని చూపించేదే క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో. అంటే, ఇది క్రెడిట్ కార్డు పరిమితిలో ఎంత శాతం క్రెడిట్ వాడుకున్నారో తెలియజేస్తుంది. క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో పెరిగితే మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోతుంది. అలా జరగకూడదంటే క్రెడిట్ యూసేజ్ ఎప్పుడూ లిమిట్‌లో ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. అందుకోసం మీరు చేయాల్సిందల్లా క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

**2. నెలవారీ ఖర్చులపై లిమిట్ :**

క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా ఉండాలంటే మీరు చేయాల్సిన మొదటి పని నెలవారీ ఖర్చులపై లిమిట్ పెట్టుకోవడం. మీ జీతం లేదా ఆదాయం ఆధారంగా ప్రతి నెలా ఎంత ఖర్చు చేస్తే ఆన్‌టైమ్‌లో తిరిగి చెల్లించగలరో ముందే నిర్ణయించుకోవాలి. ఫలితంగా క్రెడిట్ కార్డు ఖర్చులు పెరగకుండా జాగ్రత్త పడొచ్చు. అలాగే, వారానికి ఒక్కసారైనా మీ కార్డు ట్రాన్సక్షన్స్ చెక్ చేస్తుండాలి. ఇలా చేయడం ద్వారా అదనపు ఖర్చులు జరగకుండా అన్ని మీ బడ్జెట్ పరిధిలోనే ఉండేలా చూసుకోవచ్చంటున్నారు నిపుణులు.

**3. బిల్లు చెల్లింపు :**

నెల నెలా డ్యూ డేట్‌కు ముందే క్రెడిట్ కార్డు బిల్లు మొత్తాన్ని పూర్తిగా చెల్లించేలా చూసుకోవాలి. దీనివల్ల క్రెడిట్ స్కోర్ పెరగడమే కాకుండా జరిమానా రుసుముల నుంచి తప్పించుకోవచ్చంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మినిమం డ్యూ పేమెంట్ ట్రాప్‌లో అస్సలు పడకుండా జాగ్రత్త పడాలి. ఒకవేళ టైమ్‌కు బిల్లు చెల్లించకుండా మినిమం డ్యూ పేమెంట్ ట్రాప్‌లో పడ్డారంటే మీపై 35శాతానికి పైగా వడ్డీ భారం పడుతుందని గుర్తుంచుకోవాలి.

**4. క్రెడిట్ లిమిట్ :**

మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నట్లయితే మీ క్రెడిట్ లిమిట్‌లో గరిష్ఠ పరిమితి దాటకుండా చూసుకోవాలి. వీలైనంత వరకు 30 శాతం కంటే తక్కువే ఖర్చు చేసేలా ప్లాన్ చేసుకోవాలి. అంటే, ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు లిమిట్ రూ.1 లక్ష ఉంటే 30వేల రూపాయలలోపే వాడుకుంటే బెటర్. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్ వేగంగా మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు.

**4. ఎక్కువ కార్డులు వద్దు :**

ప్రస్తుతం చాలా మంది రివార్డు పాయింట్లు, ఆఫర్లకు ఆకర్షితులై నాలుగైదు క్రెడిట్ కార్డులు వాడుతున్నారు. అలా వాడడం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉండొచ్చంటున్నారు నిపుణులు. అందుకే, వీలైనన్ని తక్కువ క్రెడిట్ కార్డులు వాడటం మంచిదంటున్నారు. ఎందుకంటే, ఎక్కువ కార్డులు ఉంటే ఖర్చులు కూడా ఎక్కువగా చేసే అవకాశం ఉంటుంది. అదే ఒకట్రెండు క్రెడిట్ కార్డులు మాత్రమే ఉంటే ఖర్చులు అదుపులో ఉంటాయి. అలాగే, బిల్ పేమెంట్ కూడా టైమ్‌కు చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచిస్తున్నారు. ఇక చివరగా క్రెడిట్ కార్డును బాధ్యతాయుతంగా యూజ్ చేసినప్పుడే ఖర్చులు కంట్రోల్‌లో ఉండడంతో పాటు మీ సాధారణ డెబిట్ కార్డు కంటే మెరుగైన ప్రయోజనాలు పొందడానికి ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

# కొత్త "పాన్ కార్డు" రూల్స్ ఇవే

అప్లికేషన్ నుంచి అప్డేట్ వరకు కీలక మార్పులు!

- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి కొత్త పాన్ నిబంధనలు

డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్‌కు ఆధార్‌తోపాటు ఇవి ఉండాల్సిందే!




భారతీయులకు పాన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆధార్, డెబిట్ కార్డుల మాదిరిగానే పాన్ కార్డు కూడా నిత్యం వాడే కార్డుల జాబితాలో చేరిపోయింది. ప్రస్తుతం ఎలాంటి చిన్న ఆర్థిక లావాదేవీ జరపాలన్నా పాన్ చాలా కీలకం. అందుకే, ప్రతి ఒక్కరూ పాన్ కార్డు తీసుకుంటుంటారు. అయితే, కొత్తగా పాన్ కార్డు తీసుకోవాలనుకుంటున్నవారు, ఇప్పటికే ఉన్న కార్డులో వివరాలు మార్చుకోవాలనుకునేవారు ఏప్రిల్ 1, 2026 నుంచి మారిన "పాన్ కార్డు కొత్త నిబంధనలు" తప్పకుండా తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. అప్లికేషన్ నుంచి పాత వివరాల సవరణ వరకు ప్రస్తుతం ఉన్న రూల్స్‌ను మరింత కఠినతరం చేసింది కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ). ఇంతకీ, పాన్ విషయంలో తీసుకొచ్చిన ఆ మార్పులేంటో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం.కొత్త ఆర్థిక సంవత్సరంలో పాన్ కార్డు విషయంలో కొన్ని కీలక సవరణలు చేస్తూ సీబీడీటీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. న్యూ పాన్ అప్లికేషన్ ప్రాసెస్ నుంచి పాత డీటెయిల్స్ అప్డేట్ వరకు అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా దరఖాస్తుదారుల గుర్తింపు, పుట్టిన తేదీ ధ్రువీకరణ నిబంధనలను కఠినతరం చేసింది. కొత్త పాన్ రూల్స్‌లో భాగంగానే ఇప్పటివరకూ వాడుతున్న పాన్ కార్డు దరఖాస్తు, సవరణలకు సంబంధించిన పాత అప్లికేషన్ ఫామ్స్ రద్దు చేసింది. పాత వాటి స్థానంలో కొత్త అప్లికేషన్ ఫామ్స్ ప్రవేశపెట్టింది.

**కొత్త పాన్ అప్లికేషన్ ఫామ్స్ ఇవే :**

మొన్నటివరకు కొత్తగా పాన్ కార్డుకు అప్లై చేసేవారు 49ఏ, 49ఏఏ ఫారాలను ఉపయోగించేవారు. అయితే, ప్రస్తుతం అవి రద్దు చేస్తూ, వాటి స్థానంలో ఏప్రిల్ 1, 2026 నుంచి నాలుగు కొత్త ఫారాలను తీసుకొచ్చింది కేంద్రం. ఇప్పుడు కొత్తగా అప్లై చేసే పాన్ కార్డు దరఖాస్తుదారులు తమ హోదాను బట్టి కింద పేర్కొన్న ఫారాలను ఎంచుకోవాల్సి ఉంటుంది.

ఫారం 93 : భారతీయ పౌరులు, ప్రవాస భారతీయులు ఈ ఫారం తీసుకొని అప్లై చేయాలి.

ఫారం 94 : సంస్థలు, కంపెనీలు, ట్రస్టులు వంటి భారతీయ సంస్థలు దీన్ని ఎంచుకోవాలి.

ఫారం 95 : ఈ ఫారం విదేశీ పౌరులకు(వ్యక్తులు) వర్తిస్తుంది.

ఫారం 96 : విదేశీ సంస్థలు కొత్త పాన్ కోసం ఈ ఫారం తీసుకోవాలి.

**పాత వివరాల అప్డేట్‌లో కీలక మార్పులు :**

కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదాయపు పన్ను నిబంధనలు 2026, రూల్ 158(12) కింద పాన్ సమాచారం లేదా మార్పుల కోసం న్యూ అప్లికేషన్ ఫామ్స్‌ను నోటిఫై చేసింది. ఇప్పటికే పాన్ కార్డు ఉన్న సాధారణ వ్యక్తులు అందులో ఏమైనా డీటెయిల్స్ మార్చుకోవాలనుకుంటే ఇకపై "పాన్ సీఆర్-01" ఫారం తీసుకోవాల్సి ఉంటుంది. అదే, సంస్థల కోసం "పాన్ సీఆర్-02" ఫారాన్ని ఉపయోగించాలి. పాన్ వివరాల సవరణ ఫారంలో దరఖాస్తుదారు పేరు, లింగం, డేట్ ఆఫ్ బర్త్, అడ్రస్, పాస్‌పోర్ట్ నంబరు, ఫోన్ నంబరు, తల్లిదండ్రుల పేర్లు వంటివి కచ్చితంగా నమోదు చేయాలి. పాన్ కార్డుపై తండ్రి లేదా తల్లి పేర్లలో ఎవరి పేరు నమోదు చేయాలనుకుంటున్నారో స్పష్టంగా పేర్కొనాలి. ఆఫ్‌లైన్‌లో ఫారాన్ని సమర్పించేటప్పుడు బ్లాక్ పెన్‌తో, పెద్ద ఆంగ్ల అక్షరాల్లోనే నింపాలని సూచించింది ఆదాయపు పన్ను శాఖ. పాన్ కార్డు పోయిన సందర్భాల్లో అప్లికేషన్‌తోపాటు విధిగా ఖీ×= కాపీని యాడ్ చేసి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది.

**ఆధార్‌తో పాటు ఇవి ఉండాల్సిందే!**

కొత్త పాన్ కార్డుకు అప్లై చేసేటప్పుడు గుర్తింపు కోసం ఆధార్ కార్డు జీరాక్స్ ఇస్తుంటాం. అయితే, అది కీలకమైనప్పటికీ మారిన నిబంధనల ప్రకారం పుట్టిన తేదీ ధ్రువీకరణకు ఆధార్‌తో పాటు మరికొన్ని పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్ కోసం దరఖాస్తుదారులు ఆధార్‌తో పాటు అదనంగా మున్సిపల్ అధికారులు జారీ చేసిన బర్త్ సర్టిఫికేట్ (ముఖ్యంగా అక్టోబరు 1, 2023 తర్వాత జన్మించిన వారికి ఇది తప్పనిసరి)

**పదో తరగతి మార్కుల సర్టిఫికెట్**

పుట్టిన తేదీ స్పష్టంగా ఉన్న పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటర్ గుర్తింపు కార్డు వంటివి సమర్పించాల్సి ఉంటుంది. అన్నింటికంటే ముఖ్యంగా కొత్త పాన్ రూల్స్ ప్రకారం పాన్ కార్డు - ఆధార్ అనుసంధానం తప్పనిసరి. ఇలా జత చేయకపోతే ఇకపై పాన్ కార్డులు పని చేయవని గుర్తుంచుకోవాలి. అందుకే, కొత్తగా పాన్ కార్డు అప్లై చేసుకునేవారు అప్లికేషన్ స్టేజ్‌లోని అన్ని పత్రాల్లో సమాచారం సరిగ్గా ఉండేలా చూసుకుంటే భవిష్యత్తులో పన్నుపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడొచ్చని సూచిస్తున్నారు నిపుణులు.

# వార్ ఎఫెక్ట్- వ్యాపారాలకు కేంద్రం చేయూత

రూ.2.5 లక్షల కోట్లతో క్రెడిట్ గ్యారంటీ స్కీమ్!

వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలకు గుడ్ న్యూస్

అవి తీసుకున్న రుణాలకు ప్రభుత్వం పూచీకత్తు

క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌కు కేంద్రం రూ.18వేల కోట్లు

వ్యాపారాలను గట్టెక్కించేందుకు మోదీ సర్కారు కసరత్తు



పశ్చిమాసియా యుద్ధం వేళ కీలక నిర్ణయం తీసుకునే దిశగా భారత ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ సైనిక సంక్షోభం వల్ల ప్రభావితమవుతున్న వ్యాపార సంస్థలు, ప్రత్యేకించి సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల (మీవీజుం)కు అండగా నిలిచేందుకు రూ.2.5 లక్షల కోట్లతో క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌ను ప్రకటించాలని కేంద్రం యోచిస్తోంది. దీని ద్వారా గరిష్ఠంగా రూ.100 కోట్ల దాకా రుణాలు తీసుకున్న వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈల తరపున బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు 90 శాతం క్రెడిట్ గ్యారంటీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ సంక్షోభ తరుణంలో ఆయా వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలు ఒకవేళ రుణాలను తిరిగి చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా చేయూత లభిస్తుంది. వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈలు తీసుకున్న రుణాలకు పూర్తిస్థాయి ప్రభుత్వ అనుబంధ సంస్థ నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీ (చీజ+ుజ) పూచీకత్తును అందిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ స్కీంకు దాదాపు రూ.17వేల కోట్ల నుంచి రూ.18వేల కోట్లను కేంద్ర ప్రభుత్వమే సమకూరుస్తుందని చెప్పాయి.

**కొవిడ్ కాలంలోనూ 'ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్'**

కొవిడ్-19 విపత్తు కాలంలోనూ మోదీ సర్కారు అమల్లోకి తెచ్చిన ఇదే విధమైన స్కీం బాగా సక్సెస్ అయిందని, ఎన్నో వ్యాపారాలు మునిగిపోకుండా కాపాడిందని, వాటి అప్పులను తీర్చిందని ప్రభుత్వ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా 2020 మేలో కేంద్రం ప్రకటించిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ (జుజూ+ూ) వల్ల ఎన్నో ఎంఎస్ఎంఈలు, వ్యాపార సంస్థలు గట్టెక్కాయని తెలిపాయి. కొవిడ్ -19 సంక్షోభం వల్ల పేరుకుపోయిన అప్పులను తీర్చుకొని, వ్యాపార నిర్వహణకు అవసరమైన నిధులను పొంది, వ్యాపారాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ స్కీం దన్నుగా నిలిచిందని చెప్పాయి. అప్పట్లో అన్ని రంగాల వ్యాపార సంస్థలకు రుణాలను ఇచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ ద్వారా 100 శాతం పూచీకత్తు లభించిందని సంబంధిత అధికారులు చెప్పారు. ఇందులో భాగంగా వ్యాపార సంస్థలకు అప్పటికే ఉన్న రుణ బకాయిలపై బ్యాంకులు, ఆర్థిక సంస్థలన్నీ ప్రీ-అప్రూవ్డ్ రుణాలను మంజూరు చేశాయి. ఈక్రమంలో వ్యాపార స్థితిగతులపై వాటి నుంచి అదనపు సమాచారమేదీ స్వీకరించలేదు. ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీ పేమెంట్ ఛార్జీలు, గ్యారంటీ ఫీజులు లేకుండానే క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ ద్వారా ప్రీ అప్రూవ్డ్ రుణాలను మంజూరు చేశారు. 2023 మార్చి 31 వరకు ఆ స్కీం అమలైంది.

**ఎన్నో రంగాలపై ఎఫెక్ట్**

ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28 నుంచి జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఈ యుద్ధం మొదలైంది. గత 38 రోజులుగా జరుగుతున్న ఈ యుద్ధం వల్ల ఇంధన సంక్షోభం ఏర్పడింది. దీని ప్రభావం భారత్‌లోని చాలా రంగాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రవాణా రంగం, వాహనాల తయారీ రంగం, టైల్ ఫ్యాక్టరీలు, టెక్స్‌టైల్ పరిశ్రమ, హోటల్ - పర్యాటక రంగం, వ్యవసాయ రంగం, ఫార్మా రంగం, ఉత్పాదక రంగం బాగా ప్రభావితం అవుతున్నాయి. ఆయా రంగాల్లో ఎంతోమంది ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారు. ఫలితంగా పరిశ్రమల్లో తయారీ, ఉత్పత్తి ప్రక్రియ తగ్గుముఖం పడుతున్నాయి. భారత్ వినియోగించే ఎరువులు, సహజ వాయువు(ఎల్ఎన్‌జీ), ఎల్‌పీజీలలోనూ సింహభాగం విదేశాల నుంచే వస్తుంటుంది. ఎరువుల కొరత ప్రభావం భారత రైతులపై కనిపిస్తోంది. సహజ వాయువు అందక ఎన్నో పరిశ్రమలు సగం కెపాసిటీతోనే పనిచేస్తున్నాయి. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల కొరత దేశంలోని చిరువ్యాపారాలపై పెద్ద ప్రభావాన్ని చూపిస్తోంది.

**భారత సర్కారు ఉపశమన చర్యలు**

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈనేపథ్యంలో దేశ ప్రజలకు ఉపశమనాన్ని కలిగించేందుకు పెట్రోలు, డీజిల్‌లపై ఎక్సైజ్ సుంకాన్ని భారత సర్కారు మార్చి 26న తగ్గించింది. ప్రస్తుతం ఎక్సైజ్ సుంకం 1 లీటరు పెట్రోలుపై రూ.3, 1 లీటరు డీజిల్‌పై 0గా ఉంది. దీనివల్ల పెట్రోలు, డీజిల్ ధరలను పెంచాల్సిన అవసరం లేకుండా పోయింది. ఇక ఎగుమతి సుంకాన్ని డీజిల్‌పై లీటరుకు రూ.21.50, విమాన ఇంధనంపై లీటరుకు రూ.29.50 చొప్పున పెంచింది. ఏప్రిల్ 2న కీలకమైన పెట్రో కెమికల్ ఉత్పత్తులు, ప్రత్యేక ఆర్థిక మండళ్ల (రాజ్జుం)కు కస్టమ్స్ సుంకం నుంచి మినహాయింపులను కల్పించింది.

# ఎయిర్‌ఇండియా సీఈఓ రాజీనామా!

ఎయిర్‌ఇండియా సీఈఓ క్యాంప్‌బెల్ తన పదవికి రాజీనామా

నూతన సీఈఓ ఎంపిక చేసే వరకు బాధ్యతల్లోనే కొనసాగున్న విల్సన్



ఎయిర్‌ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి ఒక ఏడాది ముందే క్యాంప్‌బెల్ తప్పుకుంటున్నట్లు సమాచారం. కొత్త సీఈఓను ఎంపిక చేసే వరకు ఆయన తన బాధ్యతల్లోనే కొనసాగనున్నట్టు తెలుస్తోంది. క్యాంప్‌బెల్ విల్సన్ 2022 సెప్టెంబర్‌లో ఎయిర్‌ఇండియా సీఈఓ బాధ్యతలు చేపట్టారు. టాటా గ్రూప్ చేతికి ఎయిర్‌ఇండియా వెళ్లిన తర్వాత విస్తారా విలీనం వంటి కీలక ప్రక్రియలను ఆయన పర్యవేక్షించారు. గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం, పెరుగుతున్న నిర్వహణ ఖర్చులతో నాయకత్వ మార్పు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.20వేల కోట్ల భారీ నష్టాలు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా. ఈ క్రమంలోనే క్యాంప్‌బెల్ విల్సన్ తన పదవికి రాజీనామా చేసినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఐదేళ్ల ఒప్పందంతో నియమితులైన ఆయన పదవీకాలం 2027 జూలై వరకు కొనసాగాల్సి ఉంది.

**కొత్త సీఈఓ ఎంపిక ప్రక్రియ వేగవంతం**

గత వారం జరిగిన బోర్డు సమావేశంలో విల్సన్ రాజీనామాను ఆమోదించినట్లు తెలిసింది. కొత్త సీఈఓను ఎంపిక చేసే వరకు ఆయన తన బాధ్యతల్లోనే కొనసాగనున్నట్టుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవసరమైతే సెప్టెంబర్ వరకు ఆయన కొనసాగవచ్చని తెలిపాయి. క్యాంప్‌బెల్ విల్సన్ 2022లో ఎయిర్ ఇండియా సీఈవో, ఎండీగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ముందుగానే తప్పుకోవాలన్న తన నిర్ణయాన్ని ఈ ఏడాది ప్రారంభంలోనే బోర్డుకు తెలియజేసినట్లు సమాచారం. అప్పటి నుంచే కొత్త సీఈవో కోసం అన్వేషణ ప్రారంభమైందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కొత్త అధికారి ఎంపిక కోసం సంస్థ ఇప్పటికే పలువురు అభ్యర్థులతో చర్చలు జరుపుతోంది. త్వరలో కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ఫుల్-సర్వీస్ ఎయిర్‌లైన్స్ అనుభవం ఉన్న అంతర్జాతీయ స్థాయి నాయకత్వాన్ని ఎంపిక చేయాలనే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి.

**విమానయాన రంగంలో విస్తృత అనుభవం**

30 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన విల్సన్, ఫుల్ సర్వీస్, లో-కాస్ట్ ఎయిర్‌లైన్స్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్ ఇండియాకు ముందుగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఏ) అనుబంధ సంస్థ స్కూట్‌కు సీఈఓగా పనిచేశారు. తన కెరీర్‌ను సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో మేనేజ్‌మెంట్ ట్రెయినీగా ప్రారంభించిన విల్సన్, కెనడా, హాంకాంగ్, జపాన్ వంటి దేశాల్లో పలు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2011లో స్కూట్ సంస్థ స్థాపక సీఈవోగా వ్యవహరించారు.

**మార్కెటింగ్, సేల్స్ విభాగాల్లో సేవలు**

సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ & మార్కెటింగ్)గా విల్సన్ పని చేశారు. ధరలు, డిస్ట్రిబ్యూషన్, ఈ-కామర్స్, బ్రాండ్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాలను పర్యవేక్షించారు. న్యూజిలాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ కాంటర్బరీ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ (ఫస్ట్ క్లాస్ హానర్స్) పూర్తి చేశారు.

**సవాళ్ల మధ్య నాయకత్వ మార్పు**

ప్రస్తుతం ఎయిర్ ఇండియా పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఎయిర్‌స్పేస్ పరిమితులు, విమానాల సరఫరా లోపాలు, పెరుగుతున్న ఖర్చులు సంస్థపై భారంగా మారాయి. అంతర్జాతీయ రూట్లలో మార్గ మార్పులు చేయాల్సి రావడంతో ఇంధన వ్యయం గణనీయంగా పెరిగింది. ఇక 2025 జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ఘటనలో 241 మంది మృతి చెందడం సంస్థపై ప్రభావం చూపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.20,000 కోట్ల వరకు నష్టాలు సంభవించే అవకాశముందని అంచనా.

**నూతన సీఈఓపై భారీ బాధ్యతలు**

కొత్త సీఈఓకు సంస్థను పునరుద్ధరించడం, ఖర్చులను నియంత్రించడం, కార్యకలాపాలను స్థిరపరచడం వంటి కీలక బాధ్యతలు ఎదురవనున్నాయని . విమాన ప్రమాదంపై పూర్తి నివేదిక వెలువడిన తరువాతే కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి.

# ఎయిరిండియా ఇంధన సర్‌ఛార్జీ భారీగా పెంపు

దూరం ఆధారంగా సర్‌ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటన

దేశీయంగా రూ.299 నుంచి రూ.899 వరకు సర్‌ఛార్జీ వసూలు

అంతర్జాతీయ సర్వీసులకు 24 నుంచి 280 డాలర్ల వరకు వసూలు




ప్రపంచవ్యాప్తంగా జెట్ ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో, దేశీయ-అంతర్జాతీయ మార్గాల్లో ఇంధన సర్‌ఛార్జీని సవరిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దేశీయ మార్గాలకు సంబంధించి, బుధవారం నుంచి ఫ్లాట్ సర్‌ఛార్జీ స్థానంలో దూరం ఆధారిత విధానానికి మారనున్నట్లు ఆ విమానయాన సంస్థ తెలిపింది. దేశీయంగా 500 కిలోమీటర్ల లోపు ప్రయాణాలకు రూ.299 నుంచి 2,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణాలకు రూ.899 సర్‌ఛార్జ్‌ను సవరిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ విమాన సర్వీసులకు 24 డాలర్ల నుంచి 280 డాలర్ల వరకు వసూలు చేయనున్నట్లు తెలిపింది. సవరించిన ఛార్జీలు డొమెస్టిక్ ప్రయాణాలకు ఏప్రిల్ 8వ తేదీ నుంచి, అంతర్జాతీయ ప్రయాణాలకు 10వ తేదీ నుంచి వసూలు చేస్తామని తెలిపింది.

దేశీయ ప్రయాణాలకు 0 నుంచి 500 కిలోమీటర్ల వరకు రూ.299,

501 నుంచి 1000 కిలోమీటర్ల వరకు రూ.399,

1001 నుంచి 1500 కిలోమీటర్ల వరకు రూ.549,

1500 నుంచి 2000 కిలోమీటర్ల వరకు రూ.749,

2000 నుంచి అంతకుమించి కిలోమీటర్లకు రూ.899 వసూలు చేస్తారు.

అంతర్జాతీయ ప్రయాణం విషయానికి వస్తే పశ్చిమాసియాకు 50 డాలర్లు, ఆగ్నేయాసియాకు 100 డాలర్లు, సింగపూర్‌కు 60 డాలర్లు, ఆఫ్రికాకు 130 డాలర్లు, యూకేకు 205 డాలర్లు, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా దేశాలకు 280 డాలర్ల చొప్పున ఫ్యూయల్ సర్‌ఛార్జిని వసూలు చేయనున్నట్లు ఎయిరిండియా గ్రూప్ తెలిపింది.



## రాయవలస'లో ఏం జరిగింది?

రేసన్ ప్రొడక్షన్స్ తమ తొలి చిత్రమైన 'రాయవలస' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఊరి జీవితం, నిజ సంఘటనల ఆధారంగా మనసును తాకే కథతో గోపీ కృష్ణ జె నిర్మిస్తున్నారు. అమెరికా నుంచి వచ్చిన ఎన్ఆర్ఐ మహిళా దర్శకురాలు రాధిక ఒకే షెడ్యూల్‌లో చిత్రీకరణను పూర్తి చేశారు.కార్తిక్‌ని హీరోగా పరిచయం చేసి నవ యువ కథానాయ కుడుగా ఆవిష్కరించడం ప్రేక్షకులలో మంచి స్పందన తెచ్చింది. అమెరికాలో పెరిగిన కార్తిక్ సింగర్‌గా ఎన్నో వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. సింగర్ మాత్రమే కాక, వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్స్, ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్‌లలో నటించి, రైటర్, లిరిసిస్ట్, డ్యాన్సర్‌గా ప్రతిభ చాటారు. హీరో, టైటిల్‌ను విద్యార్థుల మధ్య ఒక కాలేజీలో గ్రాండ్‌గా లాంచ్ చేయడం, డెబ్యూ హీరో కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో ప్రజలు, సినీ ప్రముఖుల దృష్టిని వెంటనే ఆకర్షించింది. నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ఒక రైస్‌మిల్ యజమాని రాజు జీవితం చుట్టూ తిరుగుతుంది. కుటుంబం, స్నేహితులు, గ్రామ పిల్లలతో సాగుతున్న అతని జీవితంలో హీరోయిన్ ప్రవేశం అనూహ్య మలుపులు తీసుకువస్తుంది. భావోద్వేగం, యాక్షన్, సంగీతంతో కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనుంది అని మేకర్స్ అన్నారు.





## బ్లాక్ బస్టర్ టాక్‌తో 'రాకాస' ప్రభంజనం

**రెండు రోజుల్లోనే రూ. 10.30 కోట్ల వరల్డ్ వైడ్ వసూళ్లు!**

జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల 'రాకాస' చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న రిలీజ్ చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్‌తో తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్‌సీస్‌లోనూ దూసుకెళ్తోంది. ఏపీ, తెలంగాణలో శ్రీలక్ష్మీ నరసింహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై విడుదలైన చిత్రాన్ని ఓవర్‌సీస్‌లో అథర్వణ భద్రకాళి పిక్చర్స్ భారీ ఎత్తున రిలీజ్ అయ్యింది.డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీతో 'రాకాస' సినిమాపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. రెండు రోజుల్లోనే సినిమా వరల్డ్ వైడ్‌గా రూ.10.30 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టటం విశేషం. శుక్ర, శనివారాల్లో సినిమాకు వచ్చిన రెస్పాన్స్ ఆదివారానికి డబుల్ అయ్యింది. 24 గంటల్లోనే 60 వేలకు పైగా టికెట్స్ సేల్ కావటం సినిమాపై ఉన్న పాజిటివ్ బజ్‌కు నిదర్శనమని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి.జీస్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిహారిక కొణిదెల సినిమాను రూపొందించిన తీరు, డైరెక్టకర్ మానస శర్మ టేకింగ్ సహా ఇతర నటీనటులు, టెక్నీషియన్స్ పని తీరుని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. నిర్మాతగా నిహారిక తన తొలి చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'తో బ్లాక్ బస్టర్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ హిట్‌ను సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, గెటప్ శ్రీను, బ్రహ్మాజీ తదితరులు ఎంటర్‌టైన్ చేసిన విధానం ప్రేక్షకుల మన్ననలు పొందుతున్నాయి.

## శక్తివంతమైన గోండ్ మహిళగా..

రష్మిక మందన్న లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న ఫీమేల్ –సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మైసా'. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. రష్మిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.ఈ పోస్టర్‌లో రష్మిక గాయాలతో నిండిన, యుద్ధం చేసినట్లుగా కనిపించే లుక్‌లో కనిపిస్తోంది. ఆమె ముఖం మీద మట్టి, పొగ, రక్తపు మరకలు కనిపి స్తుండగా, ముక్కు, చెంపలు, నుదుటిపై ఉన్న గాయాలు ఆమె పాత్ర ఎదు ర్కొన్న క్రూరత్వాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయినప్పటికీ, ఆమె కళ్లలో కనిపించే ఆగ్రహం, తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఆ పాత్రకు అవసరమైన రా ఫెరోసిటీని అద్భుతంగా ప్రతిబింబిస్తోంది. గోండ్ తెగల సాంస్కృతిక నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మికను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఓ శక్తివంతమైన గోండ్ మహిళగా కనిపించనున్నారు. ఎమోషన్స్, హై-ఆక్టేన్ యాక్షన్ మేళవింపుతో, ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో భారీగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.




## 15 ఏళ్ల ప్రాయంలోనే డీప్‌ఫేక్ వేధింపులు

**నాటి చేదు జ్ఞాపకాలపై జాన్వీ కపూర్ భావోద్వేగం!**

అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలో అడుగుపెట్టిన జాన్వీ కపూర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా కొనసాగుతోంది. బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూనే, తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు 'పెద్ది' సినిమాతో సిద్ధమవుతోంది. అయితే తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జాన్వీ తన జీవితంలో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని వెల్లడించి అందరినీ ఆలోచనలో పడేసింది.జాన్వీ కపూర్ మాట్లాడుతూ, తాను కేవలం 15 ఏళ్ల వయసులోనే డీప్‌ఫేక్ టెక్నాలజీ కారణంగా ఒక విచిత్రమైన ఘటనను ఎదుర్కొన్నానని తెలిపింది. "అప్పుడు నేను స్కూల్‌లో చదువుకుంటున్నాను. ఒక రోజు నా ఫ్రెండ్ ఒక అశ్లీల వెబ్‌సైట్‌లో నా ఫోటో ఉందని చెప్పాడు. అది నిజానికి నా ఫోటో కాదు... డీప్‌ఫేక్ ద్వారా తయారు చేసిన ఫోటో" అని ఆమె చెప్పుకొచ్చింది.ఈ సంఘటన తనపై తీవ్ర ప్రభావం చూపిందని జాన్వీ వెల్లడించింది. "ఆ ఫోటో గురించి తెలిసినప్పుడు నేను చాలా షాక్‌కు గురయ్యాను. ఏమి చేయాలో అర్థం కాలేదు. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డాను. అదే సమయంలో సోషల్ మీడియా లో నైతికత ఎంత తక్కువగా ఉందో నాకు అర్థమైంది" అని ఆమె తెలిపింది. అప్పుడే నేను గ్రహించాను... భవిష్యత్తులో కూడా ఇలాంటి విషయాలు ఎదురవుతాయని. అందుకే ఇప్పుడు ఇలాంటి డీప్‌ఫేక్ ఫోటోలు వచ్చినా వాటిని ఎక్కువగా పట్టించుకోను అని జాన్వీ కపూర్ స్పష్టం చేసింది.సోషల్ మీడియాలో టెక్నాలజీ దుర్వినియోగం ఎలా వ్యక్తిగత జీవితాలను ప్రభావితం చేస్తుందో ఈ ఘటన మరోసారి చూపిస్తోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ వంటి టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, సెలబ్రిటీలే కాక సాధారణ ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, జాన్వీ కపూర్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉంది. తెలుగు చిత్రం 'పెద్ది'తో పాటు బాలీవుడ్‌లో కూడా వరుస ప్రాజెక్టులతో ఆమె కెరీర్ పీక్‌లో కొనసాగుతోంది.



## యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్



మలయాళ సినిమా తన సహజమైన కథనం, సాంకేతిక నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అగ్రశ్రేణి మలయాళ చిత్ర నిర్మాతలు ఇప్పుడు ప్రముఖ తెలుగు స్టార్లతో కలిసి పనిచేస్తున్నారు. 'మిన్నల్ మురళి' ఫేమ్ బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్‌తో ఒక సినిమాకు దర్శకత్వం వహించడానికి సిద్ధమవుతుండగా, 'కిష్కింధ కాండం', 'ఏకో' చిత్రాలతో పేరొందిన దిన్‌జీత్ అయ్యతన్, ప్రభాస్‌తో ఒక ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే తెలుగులో యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వస్తోంది. గతంలో మలయాళ-తమిళ ద్విభాషా థ్రిల్లర్ మమ్ముట్టి 'స్ట్రీట్ లైట్స్'కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్, ఇప్పుడు 'చౌర్య పాఠం'లో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా నటిస్తున్న ఈ కొత్త చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు.వి.చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2 గా నిర్మిస్తున్నారు. ఆదివారం హీరో విజరు సేతుపతి ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు. 'డోంట్ స్లీప్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ సైకలాజికల్ థ్రిల్లర్ అలరించనుంది.ఫస్ట్-లుక్ పోస్టర్ లో రవీంద్ర విజరు పాత్ర, తుపాకీతో మంచు పర్వతాల మీదుగా ఇంద్ర రామ్‌ను వెంబడిస్తుండగా, ముందు భాగంలో హీరో కళ్ళు మూసుకుని, నుదుటిపై కట్టుతో కనిపించడం ఆసక్తికరంగా ఉంది.ఎమోషనల్‌గా, టెక్నికల్‌గా ఈ చిత్రం గొప్ప సైకాలజికల్ థ్రిల్లర్ అనుభూతిని ప్రేక్షకులకు అందించబోతుంది. ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.ఇంద్ర రామ్, రవీంద్ర విజరు, తబా రీమా, జ్యోతి బెనర్జీ, సునీల్ థాపా, ఆడుకలం నరేన్, కల్ప లత, అనీష్ కురువిల్లా, వెన్నెల కిషోర్, నాగి జబర్దస్త్, డాక్టర్ భద్రమ్, రఘుబాబు తదితరులు.నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్, డీఓపీ : షామ్‌దత్, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: సజీర్ బాబా, లూనా జబిన్, నిర్మాత: వి చూడామణి, సంగీతం: గోకుల్ హర్షన్, ప్రొడక్షన్ డిజైన్: మోనికా రామకృష్ణ.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.